**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :121 శుక్రవారం, నవంబర్ 29, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయండి



- విద్యార్థులను కన్నబిడ్డల మాదిరిగా చూడాలి
- పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం ఇవ్వాలి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు
- కలుషిత ఆహార ఘటనలపై సీఎం తీవ్ర ఆగ్రహం
- బాధ్యులపై వేటు వేయాలని ఆదేశం

హైదరాబాద్, నవంబరు 28 : విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని.. వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వద్దని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. తరచూ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలను తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు, పిల్లలకుపౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ.. ప్రభుత్వాన్ని

(మిగతా 2వ పేజీలో)

## శాస్త్రోక్తంగా రామ్మూర్తి నాయుడి కర్మక్రియలు



- సీఎం సహా నారా, నందమూరి కుటుంబీకుల హాజరు
- పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాక
- అందరితో కలసి భోజనం చేసిన సీఎం చంద్రబాబు
- పెద్దఎత్తున జనం రాకతో కిక్కిరిసిన నారావారిపల్లె

తిరుపతి, నవంబరు 28 : ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి కర్మక్రియలు గురువారం నారావారిపల్లెలో శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు నారా, నందమూరి కుటుంబీకులు, పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. టీడీపీ శ్రేణులు వేలాదిగా తరలిరావడంతో నారావారిపల్లె కిక్కిరి సింది. గురువారం ఉదయం 8.45 గంటలకు కుటుంబీకులతో కలసి చంద్రబాబు ఇంటి నుంచి గ్రామం వెనుకవైపు ప్రాథమిక పాఠశాల సమీపాన ఉన్న బావి వద్దకు చేరుకుని తమ్ముడికి శాస్త్రోక్తంగా కర్మక్రియలు నిర్వహించారు. తనయుడు, మంత్రి లోకేశ్, సోదరుడి కుమారులు రోహిత్, గిరీ ష్‌తో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా, గ్రామానికి చెందిన సన్నిహిత బంధువులు ఈ కర్మక్రియల్లో పాల్గొన్నారు. 10.45 గంటలకు కార్యక్రమం ముగిశాక సీఎం ఇంటికి చేరుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమ్ముడికి నివాళులు అర్పించారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ అక్కడే గడిపిన సీఎం వచ్చిన వారిని పలకరించారు. ఆ తర్వాత భోజనాల వద్దకు వెళ్లి అందరితో కలసి భోజనం చేశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్,

(మిగతా 2వ పేజీలో)

## సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

- 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్‌కుమార్ గంగ్వార్
- కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు



## రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

- రాష్ట్రం తిరోగమనంలో వెళుతోందన్న జగన్
- ఎక్కడ చూసినా పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని విమర్శ
- వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందన్న జగన్



చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడం లేదని అన్నారు. వైసీపీ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని... ప్రతి ఇంటికి మంచి చేశామని తెలిపారు. కూటమి పాలనలో ఆ ప్రగతి వెనక్కి వెళు తోందని చెప్పారు. రాష్ట్రం తిరోగమనంలో ఉందని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

- బీఆర్‌ఎస్ గురివింద గింజ తరహాలో వ్యవహరిస్తోంది
- కాంగ్రెస్‌తో కలిసి పనిచేసింది వారే: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ: 'గురివింద గింజ తరహాలో.. బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారిని కాంగ్రెస్‌లోకి.. చేతి గుర్తుపై గెలిచిన వారిని గులాబీ పార్టీలోకి పంపించుకుని.. మంత్రి పదవులు తీసుకున్నప్పుడు ఎవరు ఎవరితో కలిసినట్లో కేటీఆర్ చెప్పగలరా?' అని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్ట్‌పై గురువా రం ఢిల్లీలో కిషన్‌రెడ్డి స్పందిస్తూ... 'కేటీఆర్ మిడిమి డి జ్ఞానంతో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేసింది వారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్నది వారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నది వారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ తమ పార్టీలో చేర్చుకుంటోంది. ఇప్పుడు బుర ద జల్లడం కోసం మాపైన ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను పట్టించు కోవాల్సిన అవసరం లేదు' అని

(మిగతా 2వ పేజీలో)

## రాజ్యాంగం ప్రకారమే ఉత్తర్వులు

'ఫిరాయింపుల' మీద స్పష్టం చేసిన హైకోర్టు



హైదరాబాద్: న్యాయస్థానాలు రాజ్యాంగం, చట్టప్రకారం మాత్రమే ఉత్తర్వులు ఇవ్వగలవని హైకోర్టు స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ఉత్త ర్వులు ఇవ్వలేమని చెప్పింది. ఈ మేరకు దాఖలైన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఒక పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన శాసనసభ్యులు వెంటనే మరో పార్టీలోకి ఫిరాయి స్తున్నారని.. ఇలాంటి వారి శాస నసభ సభ్యత్వాన్ని రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌కు ఆదే శాలు జారీ చేయాలని కోరుతూ హైకోర్టులో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ఫిరాయింపు ఎమ్మెల్యేలు హాజరుకాకుండా ఆదేశాలి వ్వాలని పాల్

(మిగతా 2వ పేజీలో)

# నగర శివారులో పర్యాటకుల సుందరస్వప్నం






# వండర్‌లా

చిత్రవిచిత్రాలతో పాటు ఆహ్లాదాన్ని , ఆనందాన్ని , ఆటవిడుపును కలిగించే అమ్యూజ్మెంట్ పార్కు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాలలో అందరికి అందుబాటులో ఉంద్ది. మరో ప్రపంచాన్ని చుట్టివచ్చిన అనుభూతిని కల్గిస్తోంది. పొద్దస్తమానం పాఠాలు, చదువులు, హోం వర్క్ అంటూ అలిసిపోయిన చిన్నారులను తీసుకుని ఎక్కడికైనా వెళ్లాలనుకునే తల్లిదండ్రులకు ఈ పార్క్ సరైన ఛాయిస్. భారతదశంలోనే నెంబర్ వన్ వినోద పార్కుల నిర్వహణ సంస్థ వండర్లా హాలిడేస్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 13 దగ్గర రావిరాలలో 50 ఎకరాల సువిశాల ప్రాంతంలో విస్తరించి ఉంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వండర్ లా పార్కు 15 నిమిషాల ప్రయాణదూరంలో ఉండటం విశేషం. 250 కోట్లకు పైగా ఖర్చుతో అద్భుతమైన పార్కును 2016 లో అందుబాటులోకి తెచ్చింది. వండర్లాలో 50 విశిష్ట రైడ్లు వున్నాయి. 25 ల్యాండ్ బస్ట్, 20 వాటర్ బేసుడ్ రైడ్స్ ప్రతి రోజు పదివేల మంది అతిథులకు ఆహ్లాదాన్ని, ఆతిథ్యాన్ని అందించే సామర్థ్యం కలిగివుంది.

దేశంలో మొదటిసారిగా రివర్స్ రూపింగ్ రోలర్ కోస్టర్ పర్యాటకులను అలరిస్తుంది. రికాయిల్ పేరుతో పిలువబడే కోస్టల్ 40 ఫీట్ల ఎత్తు ఆరు రౌండ్ల ఇన్వర్షన్ సౌలభ్యం కలిగి ఉంది. హైద్రాబాద్ వండర్లా పార్కును అతిథుల కోసం నెదర్లాండ్స్ నుండి ప్రత్యేకంగా తెప్పించారు. రక్షణ పరంగా పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని త్వరలో మరిన్ని విశిష్టతలను జోడిస్తామని, హైద్రాబాద్ నగరవాసులతో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి వండర్లాను పెద్ద ఎత్తున వీక్షిస్తూ వినోదాన్ని పొందుతున్నారని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ చిట్టిల పిళ్లై వివరించారు. దేశంలో మొదటిసారిగా వండర్లా అంతరిక్ష అనుభూతి ని 2017లో నూతన ఆకర్షణగా మిషన్ ఇంటర్ స్టెల్లర్ ను పార్కు అందుబాటులోకి తెచ్చింది. మిషన్ ఇంటర్ స్టెల్లర్ పలు సాంకేతిక విశిష్టతలను కలిగి వుండి గ్రహాంతరాలకు వెళ్లినట్లు, వినీలాకాశంలో విహరించినట్లు అంతరిక్ష అనుభూతిని కలిగిస్తుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా అందుబాటు లోకి తెచ్చిన మిషన్ ఇంటర్ స్టెల్లర్ కోసం వండర్ సంస్థ రూ.40 కోట్లు వెచ్చించింది. యూరఫ్ కు చెందిన ప్రఖ్యాత తీం పార్క్ డిజైన్ కంపెనీలతో కలిసి ఈ అద్భుతమైన అనుభూతిని అందించే సౌకర్యం కల్పించింది. 350 చదరపు అడుగుల పారాబో లిక్ స్క్రీన్ 4 కె రిజల్యూషన్ లేజర్ ప్రాజెక్టర్ ఇటలీ నుండి దిగుమతి చేసుకున్న హైడ్రా లిక్ లిఫ్ట్ సెట్టింగ్ సిస్టం 60 పాక్స్ తో స్పేస్ లో విహరింపజేస్తుంది. అతిథులు సవారి చేసే వాహనం డోమ్ 40 ఫీట్లు వరకు పైకి తీసుకెళు ంది. 82 ఎకరాల్లో విస్తరించి వున్న వండర్లా బెంగళూర్ 62 ల్యాండ్, వాటర్, కిడ్స్ రైడ్లతో అతిథులను ఆకర్షిస్తోంది. వండర్లా రిసార్టులో 84 లగ్జరీ గదులు, మల్టీ క్విజ్ రెస్టారెంట్, రెస్ట్రా బార్, హీటెడ్, స్విమ్మింగ్పూల్, కిడ్ అక్టివిటిసెం టర్, అద్భుతమైన జిమ్, 4 సువిశాలమైన బాంకెట్స్ హాల్స్ వున్నాయి. వండర్స్ కొచ్చిలో 35 ఎకరాల స్థలంలో విస్తరించి అన్ని వయసుల వారికి అలరించే సదుపాయాలను కలిగివుంది. 58 స్టేట్ ఆఫ్ ఆర్ట్ రైడర్స్తో పాటు ఎన్నో విశిష్టతలు ఇందులో ఉన్నాయి. దేశంలో నెంబర్ వన్ అత్యుత్తమ పార్కుగా గుర్తింపు పొందిన వండర్ ఆసియాఖండంలో 6 వ అద్భుత మైన అమ్యూజ్మెంట్ పార్కుగా గుర్తింపును దక్కించుకుంది.

**- కట్టెకొమ్ముల జగన్ రెడ్డి , స్వతంత్ర జర్నలిస్ట్**

# కాంగ్రెస్‌తో బీజేపీ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారు

**చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం చేతులు కలిపారు**
**అన్నదాతలను నిండా ముంచి రైతు పండుగ చేస్తున్నారు**
**జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమంలో కేటీఆర్**



హైదరాబాద్: 'మీ కమలం నేతలు కాంగ్రెస్ నేతలతో కలిసికట్టుగా పని చేస్తున్నారు. చోటేభాయ్‌కు వ్యూహకర్తలుగా, కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పనిచేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజ నాల కోసం చేయి కలిపి చోటేభాయ్‌తో కలిసి పనిచేస్తున్నారు'అని బీజేపీ నేతలను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు కలిసి కట్టుగా పనిచేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్య లపై కేటీఆర్ 'ఎక్స్'వేదికగా విమర్శలు చేశారు. 'రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదని, మూసీ కావాలని అంటారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా, చప్పట్లు కొడతారు. తెలంగాణలో కాంగ్రెస్ చేతిలోనే కమలం ఉంది. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలపై నిలదీస్తే నిర్బంధం విధిస్తూ.. బడి పిల్లలకు బాసటగా నిలిచిన వారిపై కేసులు పెడుతున్నారు. గురుకుల విద్యా సంస్థల్లో సమస్యలు, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతున్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు' అని కేటీఆర్ విమర్శించారు. 'రైతు భరోసాకు ఎగనామం పెట్టి రుణమాఫీ పేరిట పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా రైతు పండుగలు చేస్తోంది. రైతులను నిండా ముంచి విజయోత్సవాలు చేసుకుంటోంది. కాకిలెక్కలు, కల్లబొల్లి కబుర్లతో ఎల్లకాలం వెళ్లదీయాలనే ప్రభుత్వ కుట్రలు ఎంతోకాలం సాగవు'అని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో జరిగిన మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని నివాళి అర్పించారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో జరిగే దీక్షాదివస్ ఏర్పాట్లను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి కేటీఆర్ పరిశీలించారు.

# రైతన్నలూ.. ఆయిల్‌పాం సాగు చేయండి

## మొదటి మూడేళ్లు పెట్టుబడి ప్రభుత్వానిదే.. అంతర పంటలు వేస్తే బోనస్

## మహబూబ్‌నగర్ రైతు సదస్సులో వ్యవసాయ మంత్రి తుమ్మల

మహబూబ్‌నగర్: 'రైతులంతా ఆయిల్‌పాం సాగుపై దృష్టి పెట్టాలి. మొదటి మూడే ళ్లు మీకు పెట్టుబడి పెట్టే బాధ్యత మాది. అంతర పంటలు వేస్తే బోనస్ ఇచ్చే బాధ్యత కూడా మాదే. మీ పంటను ఇంటి వద్దే కొనిపించే బాధ్యత తీసు కుంటాం. వెంటనే మీ ఖాతాలో డబ్బులు వేస్తాం. పామాయిల్ పంట వేయండి.. మీ బతుకుల్లో వెలుగులు నింపలేకపోతే వ్యవసాయ శాఖపరంగా మీరు ఏ శిక్ష విధించినా దానికి సిద్ధంగా ఉంటాం. రైతులకు నష్టం రాకుండా చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో మూడు రోజుల రైతు పండుగ సదస్సును పద్మశ్రీ అవార్డుగ్రహీత, రైతు వెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించేలా మైదానంలో ఏర్పాటు చేసిన 117 స్టాళ్లు, ఎగ్జిబిట్‌లను తిలకించిన అనంతరం సదస్సులో మంత్రి తుమ్మల మాట్లాడారు. రాష్ట్రానికి అప్పులు, కష్టాలు ఉన్నా రైతాంగాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, వచ్చే నాలుగేళ్లలో అనుకున్న వ న్నీ చేసి అన్నదాతల చేత శభాష్ అనిపించుకుంటా మని మంత్రి తుమ్మల చెప్పారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లు వ్యవసాయాన్ని ఎలా ఆగం చేశారో, ఈ పది నెలల్లో ఏ రకంగా ఆదుకున్నామో ఈ నెల 30న జరి గే సభలో సీఎం రేవంత్‌రెడ్డి చెబుతారని తుమ్మల తెలిపారు. రైతులను సమీకరించి సంక్రాంతికి ముందే రైతు పండుగను నిర్వహించుకుంటామన్నారు. ఉమ్మడి ఏపీలో 2003-04లో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టు లను చేపట్టి కొంత వరకు పూర్తి చేశారని.. వ్యవసాయం దండగ కాదు.. పండగని నిరూ పించారని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి



దామోదర రాజనర్సింహ పేర్కొ న్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వ్యవసా య రంగాన్ని నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకొన వాటిని సాకారం చేసుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడులు తగ్గి లాభాలు పెరుగుతాయన్నా రు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెలేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయండి

అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని సీఎం హెచ్చరించారు. వసతి గృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**విద్యా కమిషన్ పర్యటన**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా కమిషన్ పర్యటించనుంది. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో సభ్యులు విశ్వేశ్వర్, వెంకటేశ్, జ్యోత్స్న గురువారం మొదలుపెట్టిన ఈ పర్యటన డిసెంబరు 7 దాకా సాగనుంది.

# సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

# శాస్త్రోక్తంగా రామ్మూర్తి నాయుడి కర్మక్రియలు

బీసీ జనార్దన్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎస్.సవిత, వాసంశెట్టి సుభాషలతో పాటు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజు, మాజీ మంత్రులు చినరాజప్ప, దేవినేని ఉమా తదితరులు నారావారిపల్లికి వచ్చారు.

**శేషాచల లింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం**

కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కర్మక్రియల అనంతరం శివాలయాన్ని దర్శించి పూజలు చేయడం సంప్రదాయం. దానికనుగుణంగా సాయంత్రం 5 గంటలకు శేషాపురంలోని శేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో సీఎం చంద్రబాబు పూజలు చేశారు. ఆయన వెంట సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, సోదరి హైమావతి, రామ్మూర్తి నాయుడి సతీమణి ఇందిర, కుమారులు రోహిత్, గిరీష్, భువనేశ్వరి సోదరి లోకేశ్వరి తదితరులున్నారు.

**బంధుమిత్రులకు రాత్రి భోజనం**

గురువారం రాత్రి స్వగ్రామంలోని, అలాగే చుట్టుపక్కల గ్రామాల్లోని బంధు మిత్రులకు సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేశారు. తానూ వారితో కలిసి భోజనం చేశారు.

**జిల్లా అభివృద్ధిపై సమీక్ష**

ఓవైపు తమ్ముడి కర్మక్రియల కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరోవైపు జిల్లా అభివృద్ధి పనులపైనా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. నారావారిపల్లిలోని తన నివాసంలో గురువారం సాయంత్రం 4.30 నుంచి 5 గంటల వరకు కలెక్టర్ సహా ముఖ్య అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి గురించి సమీక్షించారు. అవసరమైన దిశా నిర్దేశం చేశారు.

**హాజరైన నందమూరి కుటుంబీకులు**

రామ్మూర్తినాయుడి కర్మక్రియలకు ఎన్టీఆర్ తనయులు నందమూరి జయకృష్ణ, నందమూరి మోహనకృష్ణతో పాటు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, నందమూరి సాయికృష్ణ సతీమణి, నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని, ఎన్టీఆర్ కుమార్తెలు దగ్గుబాటి పురందేశ్వరి, లోకేశ్వరి తదితరులు నారావారిపల్లెకు వచ్చారు.

# రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. లిక్కర్, ఇసుక స్కామ్ లు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మంచి చేయాలని ప్రతి అడుగు వేశామని చెప్పారు. వివక్ష లేకుండా ప్రతి పథకాన్ని ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి ఉన్న ఆదాయం కాకుండా... ఇంకా అదనపు ఆదాయం వచ్చేలా చేయడాన్ని సంపద సృష్టి అంటారని జగన్ చెప్పారు. వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందని తెలిపారు. మూడు పోర్టుల నిర్మాణం వేగంగా జరిగిందని చెప్పారు. ఆ పోర్టుల నిర్మాణం పూర్తి కావచ్చిందని... వీటి వల్ల ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

# కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

వ్యా ఖ్యానించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే.. ఇవాళ కాంగ్రెస్ కాపీ కొట్టి ఏడాదిగా అనుసరిస్తున్న మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ మొద లైన బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణా లు, కేసుల విష యంలో పురోగతి లేకపోవడమే ఎవ రితో ఎవరు కలిసున్నారని చెబుతోంది' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ ఒక సిద్ధాంతం ఆధా రంగా ఎదిగిన పార్టీ అని.. జాతీ య వాదం, అంత్యో దయ వంటి నినాదాలతో పనిచేసే పార్టీ తమదని అన్నా రు. కుటుంబపాలన, అవినీతి వంటివి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలని.. అందుకే ఎవరికి ఎవరు దోస్తులనేది తెలంగాణ సమాజానికి తెలిసిపోయిందని స్పష్టం చేశారు.

# రాజ్యాంగం ప్రకారమే ఉత్తర్వులు

మధ్యంతర అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీని వాస్‌రావు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మె ల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, వారు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా నిషేధం విధించాలని కేఏ పాల్ కోరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహిపాల్ రెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. స్పీకర్ అధికారాల్లో జోక్యం కోరుతూ వేసిన ఈ పిటిషన్ చెల్లదని, మధ్యంతర ఉత్తర్వులు కోరలేరని అన్నారు. పలువురి అనర్హత పిటిషన్లు స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం.. మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది.

## మాచర్ల లో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

### పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 28.

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బహుజనులకు విద్యాబుద్ధులను, బహుజన బ్రతుకుల దిశా నిర్దేశంను మార్చే ప్రధాన భూమిక ను పోషించిన మహాత్ముడు జ్యోతిరావు పూలే. ఆయన లేకుంటే మనుధర్మ శాస్త్రం రాజ్యమేలేది, మన బ్రతుకులు, కులాల వృత్తులు వుండేవి.. మన మహనీయుని త్యాగం ఈరోజు ఒక దళిత బహుజన బిడ్డ గిరిజన బ్రతులు మారినాయి.. బ్రాహ్మణవాదం పై ఉద్యమించే తరుణంలో ఎన్నో అవరోధాలు ఎదురైనా బెదరకుండా మన జాతుల కోసం తమ జీవితాలను అంకితం చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలే. ఈరోజు మన జ్ఞానాన్ని ఓటు రూపంలో దుర్మార్గ రాజకీయాలకు అమ్ముకొని విద్యను పెట్టుబడిదారీ వ్యవస్థకు అమ్ముతున్నాం , రాజకీయ నాయకుల తాయిలాలకు ఎదురుచూస్తూ బ్రతుకుతున్నాం. బహుజన బిడ్డలారా మారండి, పూలే అంబేద్కర్ ఉద్యమ బాట పట్టినా భారత దేశ సంపదకు మనం భిక్షగాళ్ళం కాదు. ఈ సంపదకు వారసులం అని తెలుసుకోండి. విద్య అనేది ఉపాధి, వనరు కాదు, జ్ఞాన సంపత్తి అని తెలుసుకోండి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పఠాన్ జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున చారి, కిన్నెర రవి, బాలాజీ మరియు పలువురు బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 రూపాయలకే టీడీపీ సభ్యత్వం

### తీసుకొని 5 లక్షల రూపాయల లబ్ధి పొందండి : జానీ భాష



జనసముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 28.

100 రూపాయలు పెట్టి టిడిపి సభ్యత్వం తీసుకొని 5 లక్షల రూపాయలు లబ్ధి పొందండి అని 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు ప్రజల గుండెల్లో గర్వంగా నిలిచే అవకాశాన్ని చేజిక్కించుకోండని అన్నారు. అలాగే మీ సభ్యత్వం పత్రం మీకు ప్రత్యేక గుర్తింపును అందిస్తుందనీ, ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలనీ, సభ్యత్వం ఉన్నవారికి 5 లక్షల ప్రమాద భీమా వస్తుందన్నారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా సభ్యత్వ నమోదు మన మొబైల్ లో చేసుకోవచ్చని జానీ భాష తెలిపారు.

## శ్రీశీలంలో కారులు నిలిపివేత

### లోపలికి రాణియం అంటున్న పోలీసులు



జన సముద్రం న్యూస్ (నవంబర్ -28-2024 ( నంద్యాల జిల్లా) శ్రీశైలం

గత నాలుగు నెలలుగా శ్రీశైలం పుణ్యక్షేత్రం అయినటువంటి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు కారులు లోపలికి దేవస్థానం పోలీస్ అధికారులు పార్కింగ్ లేదంటూ వచ్చేటువంటి భక్త నివాసులకు ఇబ్బంది కలిగిస్తున్నారు గుడికి పోయే ప్రదేశాలలో ఖాళీ ప్లేస్ ఉన్నా కానీ దేవస్థానం అధికారులు భక్తులకు లోపలకి రానివ్వకుండా విధిని నిర్వహించారు దేవస్థానం కు వచ్చేటి వాటి భక్తులకు ఇబ్బంది కలుగుతుంది

## ప్రగతి విద్యాజ్యోతి స్కాలర్షిప్ స్కీమ్

### ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్




ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 28

ఓబులవారిపల్లి మండలం వై.కోట గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 7, 8 ,9, తరగతుల విద్యార్థులకు ప్రగతి విద్యాజ్యోతి స్కాలర్షిప్ స్కీం ఏడవ తరగతి విద్యార్థిని మైత్రి ఎనిమిదవ తరగతి విద్యార్థిని సి. నవ్య, 9వ తరగతి విద్యార్థిని యు. పరిమళ పైన తెలిపిన విద్యార్థులందరికీ ఒక్కో విద్యార్థికి 5000 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ కింద ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అనంతరాజుపేట వారు బ్రాంచ్ మేనేజర్ కిరణ్, ఫీల్డ్ ఆఫీసర్ పవన్, బిసి కవిత మెసెంజర్ కిరణ్ బీసీ నారాయణ, స్రోల్ ఆఫీసర్ జోష్న, క్యాషియర్ సాయికిరణ్, రవి సార్ అందించారు. ఇలాగే మిగిలిన విద్యార్థినిలు వీళ్ళని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో ప్రతిభ కనబరిచిన వారికి మా బ్యాంకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మేనేజర్ తెలిపారు కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ యు. ఐజయ్య, పిడి టి. భాస్కర్, సోషల్ అసిస్టెంట్ టి. సుబ్బరాయుడు మరియు మిగిలిన ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు బ్యాంకు ఉద్యోగులు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రైజ్ మనీ అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అనగారిన వర్గాల ఆశా జ్యోతి పూలే

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 28

లక్కిరెడ్డిపల్లి లో మహాత్మా జ్యోతి రావ్ పూలే 133 వ వర్ధంతిని బిసి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు ఈకార్యక్రమంలో బిసి నాయకులు విజయభాస్కర్ పాల్గొని పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ పూలే గారు సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల , అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి వారిని చైతన్య పరిచిన మహానుభావుడు గొప్ప సంఘ సంస్కర్త,అన్నారు మహిళలు చదువుకుంటే ఆకుటుంభం బాగుపడుతుంది అని భావించి మహిళలకు పాఠశాలలు స్థాపించి తన భార్యతో చదువులు నేర్పించిన పుణ్యదంపతులు పూలే దంపతులు వారు ప్రజల కోసంవారు చేసిన త్యాగాలు మరువలేనివి అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి రామచంద్రయ్య, సుబ్బరాయుడు,నాగిరెడ్డి పురుషోత్తం, గంగరాజు ,మణి కంఠ, రామాంజి, చరణ్ కుమార్, సతీష్ కుమార్ మొదలగువారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## మాచర్ల లో జరిగిన మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

### సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు

### మరువలేనివి : దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 28.

ఈ దేశంలో మహాత్మ జ్యోతిరావు పూలే అందించిన సేవలు మరువలేనివని (డిబిఎస్ఎస్-ఎస్)దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు.ది. 28-11-2024 అనగా గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త, రచయిత, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, ఆయన యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిస్తాం- పూలే ఆశయాలు వర్ధిల్లాలి పూలే ఆశయాలు వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల హక్కులకోసం వారి అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, సమాజంలోని అంటరానితనం , కుల నిర్మూలన కోసం పోరాటం చేసిన సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ దళిత బహుజనులు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకొని స్త్రీ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి మహిళలు చదువుకోవటానికి మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవితాన్ని ధార పోసిన మహనీయులు అని వారి కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చర్మకారుల సంఘం వ్యవస్థాపకులుకందుల రవికుమార్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను కొనసాగించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యపడుతుందని, అలాంటి మహనీయులలో మహాత్మ జ్యోతిరావు పూలే ఒకరని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి,బాబుజగ్జీవన్ రావ్ చర్మకారుల సంఘం వ్యవస్థాపకులు కందుల రవి, సీనియర్ దళిత నాయకులు కలివెల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల లో ఘనంగా జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం





జనసముద్రం న్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, నవంబర్ 28.

భారతీయ సామాజిక సంస్కర్త...మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్దంతి సందర్భంగా దళిత బహుజన భీమ్సేన. డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలతో ఆయన కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు జార్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని, అంటరానితనాన్ని కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళా హక్కుల కోసం పూలే కృషి చేశాడన్నారు. 1873వ సంవత్సరం సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడు ఆయన 1848 సంవత్సరంలో పూణేలొ బాలికల కోసం మొదటి పాఠశాల ఏర్పాటు చేశాడు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేను మహిళా విద్యా వ్యాప్తి కోసం ఎంతో పోరాటం చేశారు. కారల్ మార్క్స్ రచించిన మానవ హక్కులనే పుస్తకానికి ప్రేరేపితై సమాజంలో ఉన్న కులాలకు కుల నిర్మాణంతో సమాజం బాగుపడుతుందని అన్నారు. అదేవిధంగా ఆయన చేతిలో గులాం గిరి అనే పుస్తకం అనగా బానిసత్వము ఈ సమాజంలో అందరూ చదువుకొని ప్రసిద్ధి చెందాలని ఆయన ఎంతో పోరాటం చేశారు అని అన్నారు. డప్పు మరియు జానపదం కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళలకు విద్యతోపాటు సమాజంలో ఉన్నటువంటి అంటరానితనాన్ని రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని, అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. బి.ఎస్.పి పార్టీ డివిజన్ కార్యదర్శి గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కి మహాత్మా అనే బిరుదు రావడం జరిగింది. విద్య కోసం మహిళలకు సామాజిక దురాచారాలను, సతీసహగమనం ప్రోత్సహించకూడదని ఎదురు నిలబడే వాడు. సమాజంలో విద్య చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు మరియు జానపదం మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ మాచర్ల కాశయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలపై ప్రజావినతులకు తెలుగుదేశం కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు

**అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నేతలు**

**భూ సమస్యలతో పాటు, పలు మోసాలపై నేతలకు బాధితులు ఫిర్యాదు**

**సమస్యలు విని పరిష్కారానికి కృషి చేసిన నేతలు**





జనసముద్రం న్యూస్, నవంబర్ 28, టీడీపీ పార్టీ ఆఫీసు.

వివిధ సమస్యలపై బాధితులు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. వారి నుండి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిల్డింగ్స్ అండ్ కన్స్ట్రక్షన్ సలహా కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు లు అర్జీలు స్వీకరించారు. వెను వెంటనే అధికారులు, సంబంధిత నేతలతో ఫోన్లలో మాట్లాడి అర్జీదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వారిలో.....కడప జిల్లా కాశినాయన మండలం కె.ఎన్.కోటాల గ్రామానికి చెందిన ఓర్సు కిరణ్ కుమార్, ఓర్సు బాలయ్యలు విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసి వైసీపీ నేతలు కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారని.. అన్ లైన్ రికార్డులు మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం మందడం గ్రామానికి చెందిన వాకచర్ల వీరయ్య విజ్ఞప్తి చేస్తూ.. వైకుంఠపురంలోని 22ఏ జాబితాలో ఉన్న తమ పొలానికి %చీూజ% ఇప్పిస్తాని చెప్పి తమ వద్ద రూ. 50 లక్షలు తీసుకొని వడ్లమూడి గ్రామానికి చెందిన చుంచు సుధీర్ తమను మోసం చేశాడని.. అతనిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలానికి చెందిన ఏపీ రామారావు విజ్ఞప్తి చేస్తూ.. 2018 -2019 లో మండలంలోని పలు చెంచుగూడెలలో అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టానని దానికి సంబంధించిన బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నానని.. దయచేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని విన్నవించుకొన్నాడు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన జయలక్ష్మీ అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి ఆస్తిపై కన్నేసి.. తన తల్లి బ్రతికి ఉండగానే మరో మహిళ తన తండ్రికి భార్యగా దొంగ పత్రాలు సృష్టించుకొని తమ ఆస్తిని వేరోకరికి అమ్మారని.. కొన్న వారు మా ఆస్తిని బ్యాంకులో తనకా పెట్టి డబ్బులు తెచ్చుకున్నారని.. ఈ అక్రమానికి సహకరించిన అధికారులు, తన తండ్రి ఆస్తులను కొట్టేయాలని చూసిన కుట్ర దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా సీతానగరం మండలం మరిపివలస గ్రామానికి చెందిన దివ్య ప్రసాద్ నేడు గ్రీవెన్స్ లో నేతలకు వినతి పత్రం ఇస్తూ..రాగికోన వలసా, కమ్మల గూడెంలలో నివసించే ఆదివాసీల జీవనోపాధికి ప్రభుత్వం భూమిని కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.ప్రకాశం జిల్లా దర్శి మండలం పెద్ద ఉయ్యాల వాడ గ్రామానికి చెందిన రావి వెంకటాద్రి విజ్ఞప్తి చేస్తూ.. తమ పొలానికి నీరు రాకుండా పంట కాలువను పూడ్చి వేసి తమను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకొని పంటకాలువకు నీరు వచ్చేలా చూడాలని కోరాడు.కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన షేక్ బాజీ షరీఫ్ విజ్ఞప్తి చేస్తూ.. రోడ్డుమీదకు తడిక కట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు షేక్ పెద నాగూర్ అనే వ్యక్తి యత్నించగా దాన్ని ప్రశ్నిస్తే తనపై హత్యాయత్నానికి యత్నించాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని నేతలకు ఫిర్యాదు చేశాడు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి రోజున నివాళులర్పించిన పామిడి సీఐ. యుగంధర్



జనసముద్రం న్యూస్ నవంబర్ 28 ( పామిడి ) స్థానిక పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న జ్యోతిబాపూలే వర్దంతి సందర్బంగా నివాళులర్పించిన పామిడి సి,ఐ,యుగంధర్ మరియు ఎమ్మార్పిఎస్ నాయకులు మరియు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, మొదటగా పూలే విగ్రహానికి పుష్పమాలలతో నివాళులు అర్పించారు, సీఐ. యుగంధర్ మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్షత, సమానత్వంతో పాటు, స్త్రీ విద్య తోనే అభివృద్ధి సాధ్యమని భావించి ఆ దిశగా వారి జీవితాన్ని సమాజానికి అంకితం చేయడమే కాకుండా, వారి సతీమణి సావిత్రి బాయి పూలే కి కూడా వారి అడుగుజాడల్లో నడిపించి సమాజానికి ఎనలేని సేవలు అందించారని, ప్రతి ఒక్కరు ఆ మహనీయుడి స్ఫూర్తితో వారి ఆశయ సాధన దిశగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ ఓబులేసు,వెంకట, ఎదురు ఓబులేసు కొండాపురం రాజు నిమ్మకాయల శీన ప్రజాశక్తి విలేఖరి గోపాల్, మరియు బి.సి.సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నామాల గుట్టపై అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన రంగారెడ్డి

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 28



లక్కిరెడ్డిపల్లి మండల సమీపంలో నామాలగుట్ట పై గురువారం మద్దిరేవుల కు చెందిన రంగారెడ్డి మరియు మది ్రేవుల రిహాంత్ రెడ్డి అయ్యప్ప మాలదరణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు వెంకటేష్, గంగయ్య గురుస్వామి గంగరాజు బుజ్జి గురుస్వామి శ్రీకాంత్ స్వామి లు అయ్యప్ప స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వ హించి అనంతరం అన్నదాన (బిక్ష ) కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. దాతలు సాకారంతో ప్రతి సంవత్సరం నామాలగుట్టపై కార్తీకమాసం మొదలుకొని సంక్రాంతి వరకు అన్నదానం చేస్తుండడం అభినందనియమని దాతలు అన్నారు. దాతల సహకారంతోనే నూతన అయ్యప్ప ఆలయం నిర్మాణం జరుగుతుందన్నారు.

## రేపే "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ" కార్యక్రమం -పామిడి ఎంపిడిఓ తేజోష్ణ

జనసముద్రం న్యూస్ నవంబర్ 28 ( పామిడి )



డిసెంబర్ 1వ తేది ఆదివారం సెలవు దినము కావడంతో ఈ నెల 30న ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొ న్నారు. పెన్షన్ల పంపిణీ పకడ్బంధీగా జరిగే ఉదకు అన్ని విధాలా చర్యలు చేపట్టామని ఎంపిడిఓ తేజోష్ణ తెలియజేశారు. పెన్షన్ పంపిణీ రోజు సెలవు కాగా పెన్షన్ మీదనే ఆధారపడ్డ లబ్దిదా రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఒక రోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేపడుతుందన్నారు. అందువల్ల లబ్దిదారులంతా శనివారం అందు బాటులో ఉండాలని సచివాలయ ఉద్యోగులు పెన్షన్పంపిణీ చేస్తారని సాంకే తిక సమస్య ఉత్పన్నమైతే లబ్దిదారులు ఆందోళన చెందవద్దని తిరిగి సోమ వారం పెన్షన్పంపిణీ చేయటం ఎంపీడీవో వెల్లడించారు.





## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పనితీరును మెచ్చుకుంటున్న మడకశిర నియోజకవర్గం ప్రజలు

**ఇలాంటి ఎమ్మెల్యే కదా మాకు కావాల్సింది అంటున్న నియోజకవర్గం ప్రజానీకం**

**హర్షం వ్యక్తం చేసిన మడకశిర వాసులు**

**ఉదయం లేవగానే ప్రజలతో కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే**

మడకశిర ప్రతినిధి జన సముద్రం దినపత్రిక నవంబర్ 28

ఈరోజు ఉదయం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర పట్టణంలోని ఎనిమిది మరియు తొమ్మిది వార్డ్ లో ప్రజా సమస్యలు తెలుసుకుంటు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ పట్టణంలో తిరుగుతూ కూరగాయలు, పండ్లు, పూలు అమ్ముతున్న వ్యాపారులతో కలిసి వారి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరిస్తూ తోటి నాయకులతో పట్టణంలో కలయ తిరిగారు ఆయన సందర్శిస్తున్న సమయంలో మహిళలు వాళ్ళ సమస్యలు చెబుతూ మా సమస్యల తీర్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు మరి ఇప్పటివరకు ఇలాంటి ఎమ్మెల్యే మాకు దొరకలేదని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో ఎంఎస్ రాజు మడకశిర నియోజకవర్గానికి శాసనసభ్యుడుగా ఎన్నికవ్వడం మరియు మా సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నందుకు ప్రజలు,మహిళలు , మడకశిర నియోజకవర్గం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## ఈనెల ఒకరోజు ముందుగానే శనివారం పెన్షన్ పంపిణీ

అగలి ప్రతినిధి జనసముద్రం దినపత్రిక, నవంబర్ 28,

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఇప్పటికే మూడు నెలల పెన్షన్ ఒకేసారి తీసుకోవచ్చని చెప్పడం జరిగింది, అందులో భాగంగానే ఈనెల ఆదివారం 1,వ తేదీ అవడం వలన ప్రభుత్వం ఒకరోజు ముందుగా శనివారం రోజే పెన్షన్ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు, వృద్ధులకు వితంతువులకు పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదివారం సెలవు కావడంతో శనివారమే వారి ఇంటికి పెన్షన్ ఇవ్వాలని ఆదేశించారు,

# గుడివాడలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

**సమస్యలు పరిష్కరిస్తు..రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంది: పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**ప్రభుత్వం ద్వారానే రైతాంగానికి కనీసం మద్దతు ధర లభిస్తుంది**

**రేపు సాయంత్రంలోపు ఉమ్మడి జిల్లాలో ధాన్యం తరలించేలా చర్యలు తీసుకున్నాం.. రైతులెవరు ఆందోళన చందనవసరం లేదు**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.28.

కృష్ణా జిల్లాలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన. పామర్రు, గుడివాడ నియోజకవర్గాల్లో రోడ్లపై ఆరబోసిన ధాన్యపురాసులను పరిశీలించిన మంత్రి మనోహర్. రైతులతో మాట్లాడుతూ.. ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోల్ల ప్రక్రియ జరుగుతుందంటూ భరోసా ఇచ్చిన మంత్రి. ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాతో కలిసి..గుడివాడలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమైన మంత్రి మనోహర్.గుడివాడలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రెస్ మీట్. మంత్రి మనోహర్ కామెంట్స్వాతావరణ మార్పులతో 40 రోజులపాటు జరగాల్సిన ప్రక్రియ... నాలుగు రోజుల్లో చేయాల్సి వస్తుంది.రైతులకు మద్దతుగా.. అధికార యంత్రాంగమంతా రాత్రి పగళ్లు కష్టపడుతుంది.వాతావరణ మార్పులతో రైతులకు మేలు చేకూర్చేలా.. ధాన్యం విక్రయాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం.ధాన్యం విక్రయాలపై..క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నాం.రైతులకు నమ్మకం కలిగించేలా.. ధాన్యం కొనుగోల్లలో ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళమని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.గతంలో ఎన్నడూ లేని విధంగా.. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో.. రైతుల ఖాతల్లో నగదు జమ చేస్తున్నాం. 24 తేమ శాతం ఉన్న ధాన్యం కొనుగోళ్లు చేసేలా మిల్లర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చాం. రైతుల ఆందోళన.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని.. సాయంత్రానికల్లా గుడివాడలో 30 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం. మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ ఇబ్బందులు తలెత్తకుండా.. బకాయి నిధులు విడుదల చేశాం.కొత్త ఆలోచనతో 1:2 నిష్పత్తిలో రైతులకు బ్యాంక్ గ్యారంటీ వెసులుబాటు కల్పించాం. రైతు సహాయ కేంద్రాలను సంప్రదిస్తే.. కల్లాల వద్దకే గోనేసంచెలు.. రవాణా వాహనాలను పంపించేలా ఏర్పాటు చేశాం. రైతులెవరు దళారులను ప్రోత్సహించవద్దు..రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి ప్రజాప్రతిని అందరూ సహాయంగా ఉంటున్నారు.మంత్రి మనోహర్ మీడియా సమావేశంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సర్వేయర్ ఏసు రాజు ను వేధిస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : అశోక్ సింహ యాదవ్

జన సముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 28.



గ్రామ సచివాలయ సర్వేయర్ ఏసు రాజు పై వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోవాలి. పట్టణంలోని స్థానిక యాదవ్ సంఘ కార్యాలయంలో యాదవ్ ఉత్తాన్ సమితి భారత్ – ఏపీ సంఘ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న కేసబోయిన ఏసురాజు ను కులం పేరుతో దూషిస్తూ, తనను ఒత్తిడికి గురిచేస్తూ ఏసురాజు అనే పేరు పెట్టుకున్నాడని తనను చులకనగా చూస్తూ వేధిస్తున్న ఆ సెక్రటరీ పై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ సెక్రటరీ గతంలో కూడా ఒక మహిళ ఉద్యోగిపై అసభ్యంగా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని, ఆ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను అధికారులు విచారించాలని కోరారు. యాదవులపై దాడి చేసినా, కులం పేరుతో దూషించినా సహించే ప్రసక్తే లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని వీలైనంత త్వరగా (బీసీల చట్టాన్ని)అమలు చేయాలని కోరారు.



## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన జి. అనంతశివ ను సత్కరించిన ఎన్డీఏ కూటమి నాయకులు

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 28. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గల బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు హెచ్ఎం గా బాధ్యతలు స్వీకరించిన జి.అనంతశివ ను బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ షేక్ మోదిన్ షా, ఎన్డీఏ కూటమి నాయకులు, శెట్టి హనుమంతరావు, ఇమ్మడిశెట్టి సాంబశివరావు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు భవిరిశెట్టి రామారావు తదితరులు కలిసి హెచ్ఎం కు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధి లో తన బాధ్యతలు నిర్వహిస్తూ గ్రామ పెద్దలు అందరి సలహాలు సూచనలు తీసుకుంటూ అభివృద్ధి పథంలో ఇంకా డెవలప్మెంట్ కావాలని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి హైస్కూల్ కి కావలసిన సదుపాయాలను కూడా తెలియజేసి అభివృద్ధి పథంలో నడిపించుటకు అందరు సహాయ సహకారాలు తీసుకుంటానని తెలిపారు. ఈ చిరు సత్కార కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక గురువారం సందర్భంగా సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:28తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 34వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక బుధవారం సందర్భంగా సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు,సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు వారి కుమారుడు బుల్లి వెంకటరెడ్డి శ్రీమతి తేజాలత దంపతులు వారి మనవడు కార్తీక్ పురుషోత్తమరెడ్డి మరియు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. స్వాములు అందరూ పురుషోత్తమ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....

## ఘనంగా పొగరురు గ్రామంలో ఆయ్యప్ప స్వామి పడిపూజ

జన సముద్రం న్యూస్ నవంబర్ 28 ( పామిడి రూరల్ )



పామిడి మండల పరిధిలో ఉన్న పొగురూరు గ్రామనికి చెందిన వెంకట నరసింహులు ఇంటిలో శుక్రవారం నాడు ఆయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తితో అయ్యప్ప స్వామి మాల, శివస్వామి మాల, ధరించిన భక్తులు ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా పడిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృత అభిషేకం, సుబ్రహ్మణ్యం స్వామి అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అన్నదానం దాతగా వెంకట నరసింహుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున భక్తులు నిర్వహించారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి ఘనంగా

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 28మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పూలే గారి త్యాగాలను, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ప్రసంగించారు.పూలే గారు ప్రజల హక్కుల కోసం, ముఖ్యంగా మహిళల విద్య, అన్యాయాల పరిష్కారం, మరియు సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నేతలు, స్థానిక నాయకులు, మరియు మల్కాజ్గిరి ప్రజలు హాజరై మహాత్మ పూలే గారి సేవలను స్మరించుకున్నారు.




## ఏపీలో 108 సిబ్బంది సమ్మె వాయిదా

జనసముద్రంన్యూస్, ఏపీ, నవంబర్ 28. ఏపీలో 108 సిబ్బంది చేపట్టిన సమ్మె వాయిదా పడినట్లు 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదావేస్తున్నట్లు చెప్పారు.పెండింగ్ ఉన్న జీతాలు, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగుతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు.



## రాష్ట్ర స్థాయి చెకిముకి పోటీలకు డిండి విద్యార్థులు ఎంపిక

జనసముద్రం నవంబర్ 28: డిండి :-జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి పోటీలను గురువారం నల్లగొండ డైట్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు హర్ష వర్ధన్ రెడ్డి, సిరి,భగవంత్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొంది,రాష్ట స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఎంపికైన విద్యార్థులందరికీ జేవివి సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా దేశాన్ని సైన్స్ వైపు, ప్రగతి వైపు నడిపించాలని, మూఢనమ్మకాలను నమ్మకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి,జేవివి రాష్ట్ర కార్యదర్శి,డైట్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ,చెన్నయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28) భారత సామాజిక విప్లవ మూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం హుజూరాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జ్యోతిరావు పూలే చౌరస్తాలో పూలే జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది .ముందుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గందే రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో జన్మించారు .ఆనాటి బ్రాహ్మణాధిక్యత, కుల వివక్ష ,అంటరానితనం, బాలికలకు, స్త్రీలకు చదువు లేకపోవడం వంటి సామాజిక రుగ్మతలకు కలత చెంది థామస్ ఫైన్ వ్రాసిన ది రైట్స్ ఆఫ్ మ్యాన్ అనే గ్రంధాన్ని చదివి ప్రభావితుడై సమాజంలో ఉన్న సామాజిక దురాచారాలను నిర్మూలించడానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు, సత్య శోధక్ సమాజ్ సంస్థ ను స్థాపించి తన సొంత ఖర్చులతో బాలికలకు పాఠశాలలు ,వృద్ధులకు వితంతువులకు ఆశ్రమాలు కల్పించి స్త్రీ జనోద్ధారకుడుగా కీర్తిగడించారు. ఆయన ఆశయాలను కొనసాగించటమే ఆయనకు నిజంగా అర్పించి నివాళులు అవుతుందని గంధే రాధిక ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం, చందుపట్ల జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, పట్టణ మహిళ అధ్యక్షురాలు వేముల పుష్పలత, సొల్లు సునీత, వేల్పుల రత్నం, తులసి లక్ష్మణమూర్తి, కొల్లిపాక సమ్మయ్య ,వేల్పుల ప్రభాకర్ మరియు అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

# సమన్యాయం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే

## కొనియాడిన బీసీ నేత ధనుంజయ నాయుడు



జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29 నియోజకవర్గ ఆర్సి రవికుమార్ సమన్యాయం కోసం జ్యోతిరావు పూలే నిరంతరం శ్రమించాడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కొనియాడారు. సూర్యపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీనులి మాట్లాడుతూ.... సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలోనే సామాజిక రుగ్మతలపై పోరాడినాడని ముఖ్యంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరుగుతున్న ఆ రోజుల్లో బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతువుల పునర్వివాహానికి బాటలు వేశాడని, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడమే భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహానుభావుడు అని గుర్తు చేశారు సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడు అని అణగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు.. స్త్రీ స్వేచ్ఛ సాధకుడు.. సత్యశోధక్ స్థాపకుడు అని ఆయన అన్నారు. సమాజంలో కుల వివక్షత పై అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మరియు మహిళలకు విద్యాభ్యాసం కల్పించడంలో దేశంలోని ఆదర్శవంతమైన పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేశారు సమాజంలో సగభాగమైన మహిళలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రభుత్వాలు అండగా ఉండడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ బుద్ధా సంతోష్ బొల్లం అశోక్,వినయ్- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# నగర శివారులో పర్యాటకుల సుందర స్వప్నం వండర్ లా




చిత్రవిచిత్రాలతో పాటు ఆహ్లాదాన్ని , ఆనందాన్ని , ఆటవిడుపును కలిగించే అమ్యూజ్మెంట్ పార్కు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాలలో అందరికి అందుబాటులో ఉంది. మరో ప్రపంచాన్ని చుట్టివచ్చిన అనుభూతిని కల్గిస్తోంది. పొద్దస్తమానం పాఠాలు, చదువులు, హోం వర్క్ అంటూ అలిసిపోయిన చిన్నారులను తీసుకుని ఎక్కడికైనా వెళ్లాలనుకునే తల్లిదండ్రులకు ఈ పార్క్ సరైన ఛాయిస్.భారతదశంలోనే నెంబర్ వన్ వినోద పార్కుల నిర్వహణ సంస్థ వండర్లా హాలిడేస్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 13 దగ్గర రావిరాలలో 50 ఎకరాల సువిశాల ప్రాంతంలో విస్తరించి ఉంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వండర్ లా పార్కు 15 నిమిషాల ప్రయాణదూరంలో ఉండటం విశేషం. 250 కోట్లకు పైగా ఖర్చుతో అద్భుతమైన పార్కును 2016 లో అందుబాటులోకి తెచ్చింది. వండర్లాలో 50 విశిష్ట రైడ్లు వున్నాయి. 25 ల్యాండ్ బస్ట్, 20 వాటర్ బేసుడ్ రైడ్స్ ప్రతి రోజు పదివేల మంది అతిథులకు ఆహ్లాదాన్ని, ఆతిథ్యాన్ని అందించే సామర్థ్యం కలిగివుంది.దేశంలో మొదటిసారిగా రివర్స్ రూపింగ్ రోలర్ కోస్టర్ పర్యాటకులను అలరిస్తుంది. రికాయిల్ పేరుతో పిలువబడే కోస్టల్ 40 ఫీట్ల ఎత్తు ఆరు రౌండ్ల ఇన్వర్షన్ సౌలభ్యం కలిగి ఉంది. హైద్రాబాద్ వండర్లా పార్కును అతిథుల కోసం నెదర్లాండ్స్ నుండి ప్రత్యేకంగా తెప్పించారు. రక్షణ పరంగా పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని త్వరలో మరిన్ని విశిష్టతలను జోడిస్తామని, హైద్రాబాద్ నగరవాసులతో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి వండర్లాను పెద్ద ఎత్తున వీక్షిస్తూ వినోదాన్ని పొందుతున్నారని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ చిట్టిల పిళ్లై వివరించారు.దేశంలో మొదటిసారిగా వండర్లా అంతరిక్ష అనుభూతి ని 2017లో నూతన ఆకర్షణగా మిషన్ ఇంటర్ స్టెల్లర్ ను పార్కు అందుబాటులోకి తెచ్చింది. మిషన్ ఇంటర్ స్టెల్లర్ పలు సాంకేతిక విశిష్టతలను కలిగి వుండి గ్రహాంతరాలకు వెళ్లినట్లు, వినీలాకాశంలో విహరించినట్లు అంతరిక్ష అనుభూతిని కలిగిస్తుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా అందుబాటు లోకి తెచ్చిన మిషన్ ఇంటర్ స్టెల్లర్ కోసం వండర్ సంస్థ రూ.40 కోట్లు వెచ్చించింది. యూరఫ్ కు చెందిన ప్రఖ్యాత తీం పార్క్ డిజైన్ కంపెనీలతో కలిసి ఈ అద్భుతమైన అనుభూతిని అందించే సౌకర్యం కల్పించింది. 350 చదరపు అడుగుల పారాబో లిక్ స్క్రీన్ 4 కె రిజల్యూషన్ లేజర్ ప్రాజెక్టర్ ఇటలీ నుండి దిగుమతి చేసుకున్న హైడ్రా లిక్ లిఫ్ట్ సెట్టింగ్ సిస్టం 60 పాక్స్ తో స్పేస్ లో విహరింపజేస్తుంది. అతిథులు సవారి చేసే వాహనం డోమ్ 40 ఫీట్లు వరకు పైకి తీసుకెళు ్తుంది.82 ఎకరాల్లో విస్తరించి వున్న వండర్లా బెంగళూర్ 62 ల్యాండ్, వాటర్, కిడ్స్ రైడ్లతో అతిథులను ఆకర్షిస్తోంది. వండర్లా రిసార్టులో 84 లగ్జరీ గదులు, మల్టీ క్విజ్ రెస్టారెంట్, రెస్టా బార్, హీటెడ్, స్విమ్మింగ్పూల్, కిడ్ అక్టివిటిసెం టర్, అద్భుతమైన జిమ్, 4 సువిశాలమైన బాంకెట్స్ హాల్స్ వున్నాయి. వండర్స్ కొచ్చిలో 35 ఎకరాల స్థలంలో విస్తరించి అన్ని వయసుల వారికి అలరించే సదుపాయాలను కలిగివుంది. 58 స్టేట్ ఆఫ్ ఆర్ట్ రైడర్స్తో పాటు ఎన్నో విశిష్టతలు ఇందులో ఉన్నాయి. దేశంలో నెంబర్ వన్ అత్యుత్తమ పార్కుగా గుర్తింపు పొందిన వండర్ ఆసియాఖండంలో 6 వ అద్భుత మైన అమ్యూజ్మెంట్ పార్కుగా గుర్తింపును దక్కించుకుంది.కట్టెకొమ్ముల జగన్ రెడ్డి స్వతంత్ర జర్నలిస్ట్

# తొర్రూరు ఆర్టీసీ డిపో లో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి



జన సముద్రం న్యూస్ నవంబర్ – 28 తొర్రూరు ఆర్టీసీ డిపో లో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలుకుతూ అయ్యప్ప భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు బీజేపీ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ (ఆర్ ఎం) వరంగల్ గార్కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, హిందూ ఆలయ సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మార్క సునీల్,వీహెచ్పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి శ్రీరాం ఉదయ్ కుమార్,వీహెచ్పీ వరంగల్ నగర సహాయ కార్యదర్శి ఎడెల్లీ సందీప్, బీజేపీ తొర్రూరు ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,బీజేవైఎం మానుకోట జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసి కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

## పాల్గొన్న చైర్మన్ ప్రభాకర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి భువనగిరి పట్టణం రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసి కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఫార్మారంగం ఎంతగానో ఉపయోగకరమైనది.ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సోమచంద్రుడు,పల్లె గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్,పిజీ కళాశాల ప్రిన్సిపాల్ సరిత,ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్,ఏవో సునీత, ఇస్మాయిల్, సాహితి,అమర్నాథ్,అనిత,ప్రియాంక,రాజీవ్,శ్వేత,అమూల్య,పారిజాత,మహేష్,నాగరాజు,హైమద్ ,దివ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాయ్ పూలే వర్ధంతి

వెల్దండ,నవంబర్,29(జనసముద్రం న్యూస్)

బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన మహాత్మా జ్యోతిబాయ్ పూలే వర్ధంతిని మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్య కున్నోచుకొని బడుగు బలహీన వర్గాలు విద్య ఉంటేనే అభివృద్ధి చెందుతారని ఆనాడే గుర్తించి విద్యనందించిన మహాత్ములు జ్యోతి బాయ్ పూలే అని అని కొనియాడారు ఆయన సేవలను కొనియాడారు కార్యక్రమంలో. కృష్ణ ముదిరాజు లింగం ముదిరాజు.వెంకటేష్ ముదిరాజు. నరసింహ ముదిరాజు కుమార్ శ్రీశైలం మల్లేష్ శ్రీను .శేఖర్.మురళి. శ్రీకాంత్ అంజి తోపాటు తదితరులు ఉన్నారు



# రైతు భరోసా ఏదీ?

## - యాసంగిలోనైనా రైతు భరోసా అందేనా..?

## - వానకాలం సీజన్లో అందని వైనం..



మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (జన సముద్రం న్యూస్ ):-రైతులకు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమైన రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి ప్రకటన చేయలేదు. వర్షాకాలం ముగిసిన ప్పటికీ రైతు భరోసా రైతులకు అందలేదు. యాసంగిలోనైనా రైతు భరోసా అందుతుందని అన్నదాతలు ఆశలతో ఎదురుచూస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రతి సీజన్ కి ఎకరాకి 5000వేల చొప్పున ప్రతిఏటా 10000 వేల పెట్టుబడి సాయం అందించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతుబంధును రైతు భరోసా పేరుతో రైతులకు ఎకరాకు 7500కు పెంచి ప్రతి ఏటా 15 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ రైతుల ఖాతాలలో ఆ నిధులు జమ కావడం లేదని దీంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారని సమాచారం. రైతు భరోసా కు సంబంధించిన విధి విధానాలు రూపొందిస్తున్నామని త్వరలో విడుదలచేస్తామని చెబుతున్న ఎప్పటిలోగా రైతు భరోసా నిధులు వస్తాయో.?లేదో స్పష్టంగా లేకుండా పోయిందని తెలుస్తుంది.? ప్రభుత్వం రైతు భరోసా ఎక్కడ స్పష్టంగా ప్రకటించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పెట్టుబడులకు ఇబ్బంది పడుతున్నాం..-వివిధ గ్రామాల రైతులు... వానాకాలంలో రైతు భరోసా రాకపోవడంతో పెట్టుబడుల కోసం ఇబ్బంది పడాల్సి వచ్చింది అని వివిధ గ్రామాల రైతుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం ఏమి చెప్పడం లేదు. రైతు భరోసా ఇస్తుందో లేదో ప్రక టించాలని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

## కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి

వెల్దండ,నవంబర్,29(జనసముద్రం న్యూస్)ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు, గురువారం మండలం పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన (వరికుప్పల మంగమ్మ) వరికుప్పల రాములు కి మంజూరైన 60,000 రూపాయల చెక్కును హైదరాబాదులోనే ఎమ్మెల్యే నివాసంలో బాధ్యత కుటుంబానికి అందజేశారు,ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఆంజనేయులు,అనిల్ కుమార్, కొండలు,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు



# అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

వెల్దండ,నవంబర్,29(జనసముద్రం న్యూస్) మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో అభయాంజనేయ స్వామి,కాశీ విశాలాక్షి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉంచాలని పాడి పశువులను పంటలను కాపాడాలని ఆ ఆంజనేయస్వామిని వేడుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో చిన్న వెంకట్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సంజీవ్ రెడ్డి,శ్రీను నాయక్, లక్ష్మీపతి నాయక్,సురేష్,కృష్ణ,శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు



## రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ వేతన అలవెన్స్ తక్షణమే పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి కోరారు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29 నియోజకవర్గ ఆర్సి రవికుమార్హుజూర్నగర్ ఈరోజు జరిగిన రైస్ మిల్లర్స్ డ్రైవర్ సమావేశంలో మిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గారికి నోటీస్ ఇచ్చిన అనంతరంరోష పతి మాట్లాడుతూ 31. 10. 24. పూర్తి అయినందున తిరిగి అగ్రిమెంట్ చేసుకోవడం విచారకరము అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యూనియన్అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న రామయ్య శ్రీను అంజయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు



## మహాత్మ జ్యోతి రావుపూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలే విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదటి శ్రీనివాస్ పటేల్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28

మహబూబాబాద్ జిల్లా ఇల్లందు బైపాస్ రోడ్డు నందు ఉన్న సామాజిక సంస్కర్త, బహుజన చైతన్యదీపిక మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుల కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కులవివక్ష నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన పూలే తరతరాలకు మార్గదర్శి అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ నాయకుల మాదాటి శ్రీనివాస్ పటేల్ శాంతన్ రామరాజు పిడుగురాళ్ల రామదాసు రామ్ శెట్టి వీరేందర్ ఆకుల సంతోష్ ఆవుల సతీష్ శ్రీపతి ఉపేందర్ వివిధ బీసీ నాయకులు పాల్గొన్నారు తదితరులు ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.



## జన్నారంలో జ్యోతిరావ్ పూలే 134 వ వర్ధంతి వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 28 జన సముద్రం న్యూస్ మహాత్మా జ్యోతిబాపూలే గారి 134వ వర్ధంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం జన్నారం విభాగం తరపున మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి చేసినారని భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు మహాత్మా జ్యోతి పూలే గారు అనీ అశోక్ అన్నారు.వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి బీసీ కులాల సమాజం ఆ మార్గంలో పయనించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి ప్రయత్నించాలని అశోకు కోరినారు ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య , కో కన్వీనర్ కడార్ల నరసయ్య , మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ , కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ ,దోనోజు శ్రీనివాస్, రాగుల కిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే. కుంభం

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్ , పిసిసి మాజీ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ కుక్కదుగు సోమయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవేజ్ చిస్తి, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి బీసీ సంఘం నాయకులు వెంకటేష్, గాజుల క్రాంతి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బట్టు రామ చంద్రయ్య, నరాల జంగయ్య, పెంట ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ముదిరాజ్, గాజుల క్రాంతి కుమార్, వడిచర్ల కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ, కూర శివకుమార్, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## నాగార్జున విద్యాలయం నందు షీ టీం, ఏ హెచ్ టి యు, మరియు భరోసా అవగాహన సదస్సు






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 28

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ,నాగార్జున విద్యాలయం, కురవి, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద గారు అన్నారు. నాగార్జున విద్యాలయం కురవి మహబూబాబాద్ లో దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 790 11 42 009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొరవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ - విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తత గా ఉండాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరీ పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తక్షణం కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు.మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది ,విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలి అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వ్యవహరించారు . భ సా భరోసా యొక్క విధులు ఫోక్సో చట్టాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి భరోసా లాయర్ సాహిత్య వివరించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి సార్ ర సీనియర్ మరియు వారి అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,భరోసా స్టాప్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వసతులు కల్పించాలి

## కందాల రంగయ్య పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుప్రభుత్వ ఆసుపత్రిలో వసతులపై సర్వేలో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది ఈ సర్వేలో భాగంగా బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని రెండవ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అలానే బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏజెన్సీ ప్రాంతానికి ఆనుకొని ఉన్నందున ఇక్కడ గిరిజన గిరిజనేతర ప్రజలు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతం వీరు అనారోగ్య ఆరోగ్యానికి పాలై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకే వస్తున్న పరిస్థితి ఇక్కడ ఏఎన్ఎం లేక రెండవ డాక్టర్ లేక సరైన వసతులు లేక చాలా ఇబ్బంది పడుతూ ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ వైపు చూస్తున్నారు దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ హాస్పిటల్స్ టెస్టుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అన్నారు కనుక ఈ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బలోపేతం చేసి మెరుగైన వైద్యం పేద ప్రజలకు అందించాలని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా మార్చాలని టెస్టులు స్కానింగ్ లు అందుబాటులో ఉంచాలని ఆధునిక యంత్రాలతో పాటు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లాలోని అన్ని ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలి హాస్పిటల్లో అన్ని రకాల వైద్య పరికరాలు సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి. అన్ని రకాల మందులు అందుబాటులో



ఉండాలి జిల్లా హాస్పటల్ ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలి ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి డాక్టర్లు నర్సులకు రక్షణ కల్పించాలి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి టెస్టులు మందుల పేరుతో ఇస్తారాజ్యంగా ఫీజులు అసలు వసూళ్లను నియంత్రించాలిటెస్టుల ధరల సూచీని బోర్డుపై ప్రకటించాలి అనవసరమైన ఆపరేషన్లను టెస్టులను చేయడాన్ని నియంత్రించాలి మెడికల్ మాఫియాను అరికట్టాలి పేషెంట్లను ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటలకు తరలించే పీఆర్వో సిస్టం అరికట్టాలి ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రభుత్వం నియంత్రణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం పి వై ఎల్ నాయకులు బత్తుల ధనుంజయ శ్రీను కృష్ణ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామానికి చెందిన మట్ట అశోక్ గౌడ్ కుమారుడు మట్ట గోపికృష్ణా గౌడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్,నాయుకులు కాసుల అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే - కెవిపిఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-సమాజంలో కుల వివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి,వెనుకబడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం రోజున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మంద కిరణ్ బీబీనగర్ మండల కార్యాలయంలో ఆ సంఘం మండల నాయకులతో కలిసి నివాళ్ళు అర్పించారు.అదే సందర్భంగా మాట్లాడుతూ ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త,కుల వ్యతిరేక సంఘ సంస్కర్త,అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన కృషి విస్తరించిందన్నారు.కావున మహాత్మా జ్యోతిరావుని ఆదర్శంగా తీసుకొని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ఓల్దాసు శ్రవణ్ కుమార్,చింతపట్ల రమేష్,ఎల్ల స్వామి,విష్ణు,కుమార్,రాజేష్ పాల్గొన్నారు.



## ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న కృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ు

బి ఆర్ ఎస్ యాదాద్రి భువనగిరి పట్టణం లో 29వ తారీకు శుక్రవారం రోజున జరుప తలపెట్టిన దీక్ష దివస్ కార్యక్రమానికి ప్రిన్స్ చౌరస్తా వద్ద స్థల పరిశీలన చేసిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, తర్వాత మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేట్ కృష్ణారెడ్డి ఆరోగ్య సమస్యతో ఉన్నందున వారినీ వారి స్వగృహంలో కలసి పరామర్శించడం జరిగింది



## జర్నలిస్ట్ నరేందర్ కి ఆర్థిక సహాయం అందజేసిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు .విషయం తెలుసుకొని గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి,మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ.5000/- ఆర్థిక సహాయం వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన టీజేయు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్,విజయ్ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలె పూర్తితో పని చేయాలి:టీపిటిఎఫ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 28
మహబూబబాద్పట్టణ పరిధిలో సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇల్లందు రోడ్డులో గల పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బలాసి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, చైతన్య దీపిక మహాత్మ జ్యోతిబాపూలే అణగారిన వర్గాల చదువు కోసం తన భార్య అయినటువంటిజ్యోతిబాపూలేనిప్రోత్సహించిఉపాధ్యాయినిగా మలిచి ఎంతో మంది పేద బాలికలకు విద్యను అందింపజేసిన మహనీయులు ఉపాధ్యాయులుగా మనం పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చక్కగా విద్యను అందజేస్తూ వారి చైతన్యానికి కృషి చేసినప్పుడే వారికి ఘనమైన నివాళి అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, సీనియర్ నాయకులు సోమా విష్ణువర్ధన్ జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్ గెజిటెడ్ హెచ్ఎం పూజారి వీరయ్య, మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సరెడ్డి రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు పపావత్ యాదగిరి,కోడెం శ్రీనివాస్, దబ్బ నరేష్, జి సాయిరాం నాయిని సుధాకర్,జి చంద్రమౌళి, రఫిక్ సోమ రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 28
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సామాజిక విప్లవ కారుడు,మహాత్మ జ్యోతిబాపూలే సేవలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సందర్బంగా వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మరియు టౌన్ కమిటీ ప్రెసిడెంట్ కొడుకుగంటి శ్రీధర్, జిల్లా సభ్యులు మారబోయిన వీరన్న, మరిపెడ మండల అధ్యక్షులు సామకూరి కృష్ణయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.28
మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు "ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ గా మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయటకు ఇంటర్ ఆ పైన విద్యార్హతతో ద్విచక్ర వాహనంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ. 30.11.2024 రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధిఅధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 30.11.2024 న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనిఈసందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## రైతుల రుణమాఫీ గురించి బ్యాంకర్లతో అధికారులతో సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే





జనసముద్రం న్యూస్ నవంబర్ 28
కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చందుపట్ల పి ఎస్ సి ఎస్ నందు రైతు రుణమాఫీ కానందున అట్టి రైతు రుణమాఫీ పై కలెక్టర్ హనుమంత రావు గారితో, ఆర్డీవో క్రిష్ణా రెడ్డి గారితో,బ్యాంక్ అధికారులతో, అగ్రికల్చర్ అధికారులతో మరియు సంబంధిత అధికారులతో సమావేశం అయి రుణమాఫీపై చర్చించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రుణమాఫీ త్వరితగతిన చేయాలని అధికారులకు సూచించారు

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 28
మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, జ్యూట్ బ్యాగులు పర్యావరణహితమైనవని మంచిర్యాల జిల్లా డిఆర్డిఏ పిడి కిషన్ అన్నారు. గురువారం జన్నారం పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో మహిళలకు, యువతులు ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, యువతలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, పలు శాఖల అధికారులు, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## నమోదు ప్రక్రియను పరిశీలించిన ఉన్నతాధికారి



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 28
జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్లైన్ నమోదు ప్రక్రియను మంచిర్యాల డిఆర్డిఏ పిడి కిషన్ పరిశీలించారు. గురువారం ఆయన జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్వే ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎంపీఓ జలంధర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 28
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సామాజిక ఉద్యమ నాయకులు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని పూలే విగ్రహం వద్ద మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆ మహనీయుడు జ్యోతిరావు పూలే గురించి ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ
లిచదువంటే తెలియని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆ రోజుల్లో శ్రీ విద్యకు పెద్దపీట వేసే విధంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి తన భార్య తోటి అనేకమంది స్త్రీలకు విద్యను అందించి శ్రీలు ఎదుగుదలకు దారి చూపిన మహనేత సంఘసంస్కర్తలు జ్యోతిరావు పూలే అటువంటి వ్యక్తులు స్మరించుకునే హక్కు ప్రతి ఒక్కరు కూడా ఉందని మనం గర్వంగా చెప్పుకోవొచ్చు, స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారంటే వారు ఆరోజు పోరాటపటిమనే కారణం, బ్రాహ్మణ సమాజాన్ని ఎదిరించి ధిక్కరించి ఎన్నో ఆటుపోట్లు పడి ఆ రోజుల్లో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతులు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం స్త్రీలకు పెద్దపిట్ట వేస్తూ అనేక సంక్షేమా పథకాలు అమలు పరుస్తూ.. ఎందరికి ఆదర్శంగా నిలుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాంగనే ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే భవనగా పెరు మార్చి, ఆ భవనంలో ఒక దళిత ఉపముఖ్యమంత్రి అయినా భట్టి విక్రమార్కేకు అంకితం చేసిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని మాట్లాడం జరిగింది
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇంచార్జ్ బీమా నాయకు 17 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు...
అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ఐఎన్టియు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్ టీపీసీసీ ఎస్టి సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు,
తప్పెట్ల బాబురావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హారున్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శిలు బొల్లు రాజు, బండారు చిరంజీవి, టౌన్ ప్రెసిడెంట్ ఐ ఎన్ టి యు సి మాందాటి శ్రీనివాస్, మైనార్టీ సంఘం నాయకులు, ఎండి నాజర్ ఫయాజ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ నిమ్మల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం వీరన్న, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షరాలు భూక్య విజయలక్ష్మి మహిళా నాయకులు రాజమ్మ సరస్వతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్, దండం వెంకన్న రామనుబోయిన వీరన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ టౌన్ ప్రెసిడెంట్
ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు శివ యాదవ్, గడిపల్లి చరణ్ 12 వ వార్డు ఇంచార్జ్ ఆవుల సతీష్, గాంధీ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావిశెట్టి శేఖర్ రామకృష్ణ, బావుసింగ్,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సంతోష్, నల్లమాష రవీందర్, రాజేష్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిశాల వెంకన్న, షాకుల అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులులింగన్న,భాస్కర్,తదితరులుపాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి భారత రాజ్యాంగం



జన్నారం రిపోర్టర్
జనసముద్రంన్యూస్ నవంబర్ 28
ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి భారత రాజ్యాంగమనిసుప్రీంకోర్టుఅడ్వకేట్ వడ్లమూడి కృష్ణ స్వరూప్ అన్నారు. గురువారం మధ్యాహ్నం జన్నారం మండలకేంద్రంలోని పీఆర్ టియు భవనం లో రాజ్యాంగ రక్షణ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించాలి



జన్నారం రిపోర్టర్ జనసముద్రంన్యూస్ నవంబర్ 28
మహత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ కోరారు. జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం అంబేద్కర్ విగ్రహం బీసీ సంఘాల నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన తిరుమల్ నాయక్



యాదాద్రిభువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ ,నవంబర్.28,
బీబీనగర్ మండలం జంపల్లి గ్రామానికి చెందిన మట్ట యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.నిరుపేదైనా వారి కుటుంబాన్ని పరామర్శించి దేవసోత్ తిరుమల్ నాయక్ రూ.5000/- రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంతూరి బాలరాజు,దేవసోత్ యాద,ఇస్లావత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి



గన్నవరం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 28
గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలోని రోటిగూడెం గ్రామంలో జరిగింది. ఆ గ్రామానికి చెందిన దిగుట్ల నాగరాజు-అనూష దంపతుల కుమార్తె దిగుట్ల సమన్వితకు గురువారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. చిన్న వయసులో సమన్విత గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.

## ప్రజాపాలన వజ్రోత్సవాలలో సాంస్కృతసారధి కళాజాత



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28)
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పమేలసత్పతి మరియు డిపిఆర్ఓ లక్ష్మణ్ కుమార్ సూచనతో కరీంనగర్ మండలం చింతకుంట, ఎలగందల్, ఖాజీపూర్ గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు, గృహలక్ష్మి ద్వారా 500రూకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రైతులకు రెండులక్షల లోపు రుణమాఫీ మొదలగు పథకాల తో పాటు అభివృద్ధి కార్యక్రమాల నో పాటల రూపంలో వివరించారు.కార్యక్రమంలో కళాకారులు దుర్గ మురళి,పొద్దుపొడుపు శంకరర్, కైరీ తిరుపతి,వోల్లాలవాణి,పుల్ల శ్రవణ్,గొల్లపల్లి శ్రీకాంతాచారి, చిలుమల రాధా, కంసాని ఉదయ,పంతంగిఅర్చన,గసికంటి సంధ్య,సోనీ పటేల్,నవాజ్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ నాయకులు అహ్మద్ ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ కు సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా నియామకమైన జిల్లా గ్రంధాలయ చైర్మన్ మొహమ్మద్ అవేస్ చిస్తీకి యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అహ్మద్ బబ్బు పహాడి నగర్ లోని పార్టీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి,మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ లాయక్ అహ్మద్ జాకీర్,సమీర్,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి

### మహత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 28:
మహత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తా లో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాల రద్దు అంటరానితల నిర్మూలన తోపాటు నిరక్షరాసే అతను అక్షరాస్యతగా తీర్చిదిద్దిన మహనీయుడు మహత్మ జ్యోతిరావు పూలే అన్నారు

## డిసెంబర్ 14 న జాతీయ "లోక్ అదాలత్" నిర్వహణ.

### కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.





జనసముద్రంన్యూస్ ,28 నవంబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం లోని అన్ని కోర్టుల ప్రాంగణంలో డిసెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది.
దీనిలో భాగంగా హుజురాబాద్ కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు.
సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ప్రామీసరి నోటు కేసులు, వైవాహిక విభేదాలు, ఆస్తి విభజన వివాధాలు,
భూ వివాదాలు,మోటార్ కేసులు, ఇతరత్రా పెండింగ్ కేసులను సామరస్యంగా పరిష్కరించేందుకు కక్షి దారులు ఈజాతీయలోక్అదాలత్నువినియోగించుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.28,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ మాట్లాడుతూ మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరం.

ఇప్పటికే రాష్ట్రంలో 48 మంది విద్యార్థులను సీఎం రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకోవడం అత్యంత దురదృష్టకరం అని,రాష్ట్రంలో విద్యార్థిల మరణాలు, ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం హత్యలేనని విమర్శించారు.

కెసిఆర్ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్త వ్యవస్థం గా మారాయని ఆందోళన వ్యక్తం చేశాడు.కాంగ్రెస్ ప్రభుత్వం తీరు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాలు సంక్షేమ హాస్టల్ పై నమ్మకం పోతుందని అన్నారు.విద్యార్థుల మరణాలు సర్కార్ హత్యాలే అని అన్నారు.

పసిప్రాణాలు పోతున్న చలనం లేదా..?ఇదేనా ప్రజాపాలన అంటే..?హాస్టల్లో దుస్థితిపై కనీసం సమీక్ష పెట్టలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందంటే సిగ్గుచేటు.ఫుడ్ పాయిజన్ తో విద్యార్థిని శైలజ మృతి అత్యంత దురదృష్టకరం దీనికి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం వహించాలి.గత పదకొండు నెలల్లో 48 మంది తల్లులకు గర్భశోకం మిగిల్చింది మీ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం..ఇంకెంత మందిని పొట్టనబెట్టుకుంటారు?ఆసిఫాబాద్ వాంకిడి గిరిజన స్కూల్ ఫుడ్ పాయిజన్ కావడంతో నిమ్స్ లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ



మృతిచెందడంతో గాంధీ ఆస్పత్రి వద్ద రోదిస్తున్నతల్లి మీరాబాయ్.విద్యాలయాలుగా విలసిల్లాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లో తమ నిర్లక్ష్యంతో విద్యార్థుల మరణ మృదంగాలను మోగిస్తుంది రేవంత్ సర్కార్.ఆమె మరణించి 24 గంటలు కాకముందే మంగళవారం నారాయణపేట జిల్లా మాగనూరు పాఠశాల విద్యార్థులు 30 మంది ఫుడ్ పాయిజన్ తో దవఖానలో చేరడం సర్కార్ నిర్లక్ష్యానికి నిదర్శనం.

నీలి మేఘాల్లో సీఎం రేవంత్..నీలి నీడల్లో గురుకులాల భవిష్యత్తు.పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం-మూసీ ముడుపుల కోసం రేవంత్ఆరాటం.కంచంలోపురుగులు,కాటేసేపాము లు,కారణం లేని మరణాలతో విద్యార్థుల పరిస్థితి.కనీస వసతులు లేక,సరిపడా మరుగుదొడ్లు లేక,అనారోగ్యాలతో విద్యార్థుల పోరాటం చేస్తున్న పట్టించుకోని రేవంత్ రెడ్డి.పురుగుల అన్నం తిని అంబులెన్స్ లో విద్యార్థులు,పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్ లో రేవంత్,మంత్రుల షికార్లు.

మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి, విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా?తక్షణమే విద్యార్థులకు మౌలిక వసతులతోపాటునాణ్యమైన భోజనాన్ని అందించాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్వి పోరాటంకు సిద్ధం అని జక్కి నాగేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.మున్నా,జక్కి నరసింహ,బాధినిరాముగౌడ్తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన న్యాయశాఖ ఉద్యోగుల ప్రమాణస్వీకారం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 28

మహబూబాబాద్ జిల్లా కోర్ట్ లో జరిగిన న్యాయశాఖఉద్యోగులసంఘంఎన్నికలలోగెలుపొందిన అధ్యక్షుడు పోలేపల్లి శ్రీను, జనరల్ సెక్రెటరీ కుడితి వెంకటరెడ్డి మరియు ఇతర అభ్యర్థులు అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్,వైస్ ప్రెసిడెంట్1,2,3స్వరూపారాణి,శివకుమార్, నిరీక్షణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్ గా వీరు నాయక్, జాయింట్ సెక్రెటరీ 1, 2, 3 వీరలక్ష్మి, రుచిత,ఝాన్సి లు, స్పోర్ట్స్ సెక్రెటరీ స్వాతిలు ఈ రోజు జిల్లా కోర్ట్ ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ, అతిధులుగా హాజరుకాగా,జాతీయన్యాయశాఖాఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడుజగన్నాథంసమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందినప్పటికి అధ్యక్షుడైన ఇతర సభ్యులైనవిధినిర్వహణలోఅలసత్వంప్రదర్శించకుండా తోటి ఉద్యోగులకు మార్గదర్శకంగా ఉండాలని వారి శ్రేయోభ్యున్నతికి పాటుపడాలని చెప్పడం జరిగింది. ఈ క్రార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లాకోర్టు పరిపాలనఅధికారిక్రాంతికుమార్,సూపరింటెండెంట్ అమరేందర్లుపాల్గొని,అభినందనలుతెలియజేశారు.

# జన్నారం మండలంలో భౌతిక కాయానికి నివాళ్లు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ

## ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ , జన్నారం మండలం తాజా మాజీ జెడ్పిటీసి ఎర్ర చంద్ర శేఖర్







ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 28 జనసముద్రం న్యూస్

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో బి ఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినటువంటి కామెరా దుర్గయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అలాగే మందపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అయినా మాజీ ఎంపిటిసి మమతా తల్లి స్వర్గస్తులు అవగా విషయం తెలుసుకున్న జాన్సన్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇసాక్ గారి నీ పరామర్శించడం జరిగింది అలాగే జాన్సన్ నాయక్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం తన వంతు సహాయక సహకారాలు అందిస్తానని వారిలో మనోధైర్యాన్ని కల్పించారు వారి వెంట జన్నారం తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ టిఆర్ఎస్ మండల జిల్లా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గోదావరి హారతి







జనసముద్రం న్యూస్,నవంబర్ 28

భద్రాద్రి దివ్య క్షేత్రంలో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో శివ కేశవులను పూజించే కార్తీక మాసంలో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలోపవిత్రగోదావరినదికిప్రతి ఏటాహారతులు ఇవ్వడం దశాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్తీకమాసంలో త్రయోదశి గురువారం గోదావరి నదికి హారతులు ఘనంగా సమర్పించడం జరిగింది.

ముందుగా గణపతి పూజ, తులసి మాత పూజ, గంగా అష్టోత్తర పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం గోదావరి మాతకు పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ పూలు గాజులు పళ్ళు ఫలాలు గోదావరి నది మాతకు సమర్పించడం జరిగింది. తదనంతరం హారతులు ఘనంగా సమర్పించడ మైనది.

గోదావరి మాతకు పులిహొర, రవ్వ కేసరి మొదలగు పదార్థాలు నైవేద్యం సమర్పించి ఆ ప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరిగింది.

ఉభయ తెలుగు రాష్ట్రాలు, సర్వజనులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని గోదావరి మాతను ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు జరిగినవి.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావజ్జల.

రవికుమార్ శర్మ, ప్రధాన కార్యదర్శిఆర్. మావుళ్ళయ్య, ఎం. వేణుగోపాలాచార్యులు, బి పవన్ కుమార్ శర్మ, ఆర్. వి. శ్రీనివాస్ శర్మ, బుక్కపట్నం, రామాచార్యులు, ప్రతాపురం. నరసింహాచార్యులు, అచ్యుత్రామ్ శర్మ, బి. సత్యప్రసాద్ శర్మ, సుందర రామశాస్త్రి, కాకరాల శ్రీనివాస్ శర్మ,కంజర్ల. విజయకుమార్, నంబులాద్రాచార్యులు, కళ్యాణ్ రామ్ శర్మ, అధిక సంఖ్యలో పురోహితులు, భక్తులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# పాఠశాలల "తనిఖీ- పర్యవేక్షణ" లో ఎంఈఓ

## మధ్యాహ్న భోజనం "మెనూ" అమలు పరచాలి.





జనసముద్రంన్యూస్, 28 నవంబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

జమ్మికుంట మండలం ఇన్ చార్జీ విద్యాశాఖ అధికారిని శ్రీమతి బి. హేమలత మేడం మండలంలోని ప్రాథమిక పాఠశాల (బాలురు), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి పాఠశాలలో తనిఖీలు- పర్యవేక్షణ లు చేయడం జరిగింది.

పాఠశాలలోని పరిసర ఆవాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి మధ్యాహ్న భోజన ఏజెన్సీ కి సూచనలు చేశారు.

త్రాగు నీటి ని, కిచెన్ షెడ్, రైస్ నిల్వలు, వంట సామాగ్రి ని పరిశీలించారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం (మిడ్ డే మీల్స్) రుచి చూడడం జరిగింది.

మధ్యాహ్న భోజనం "మెనూ" తూచ తప్పకుండా అమలు పరచాలనిప్రధానోపాధ్యాయులకుతగుసూచనలు చేశారు.

విద్యార్థినీ, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా ఏ.యన్.యం లకు, ఆశా కార్యకర్త లకు తెలపాలని కోరారు.

తదనంతరం పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలన చేశారు.

ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు యం. సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన కొల్చారం వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన

## - మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్....





మెదక్ జిల్లా ప్రతినిధి,
నవంబర్ 28 ( జనసముద్రం న్యూస్):

మండల కేంద్రమైన కొల్చారంలో స్థానిక వీరభద్ర ఆలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి గురువారం నాడు మెదక్ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరు చంద్రపాల్ ఆధ్వర్యంలో ఆలయ పూజారి మహేష్ కుమార్ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రాలయం మహిమ గల ఆలయం అని కొలిచిన భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా లక్ష రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, కండక్టర్ సంగమేశ్వర్, రేగళ్ల ఆనంద్, ఎండుగుల కృష్ణ, జటబోయిన శ్రీశైలం, కమ్మరి దశరథ్, ముత్యంశ్రీనివాస్,ఆరుగొండఅశోక్,విశ్రాంతఉపాధ్యాయులుర్యాగాళ్లవీరయ్య,ప్రేమ్కుమార్జూలకంటి సంగమేశ్వర్, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక చర్యలకు కఠినమైన శిక్షలు. రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 28

మహబూబాబాద్ జిల్లా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష హరులేనని అందుకు కఠినమైన శిక్షలున్నాయని గౌరవ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ

మహిళలు తను పనిచేసే ప్రదేశాలలో ఏవైనా లైంగిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే వారు న్యాయమూర్తులు కమిటీ సభ్యులుగా ఉన్న కమిటీకి విన్నవించుకొని న్యాయం పొందవచ్చని నేరం రుజువైతే వారిపై కఠినమైనటువంటి చర్యలు ఉంటాయని, శాఖాపరమైనటువంటి క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోబడతాయని ఈ సందర్భంగా జడ్జి మాట్లాడడం జరిగింది.

ఈ క్రార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్ మరియు కోర్ట్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ను స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

- సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే...
- పూలే వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్...



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 28: మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్,ఇతర ముఖ్య నేతలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘా సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని,సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని,తల్లిదండ్రులు ఒక పూట తినకున్న మీ పిల్లలను మంచిగా చదివిపించాలి అనే మంచి మనసున్న వ్యక్తి అని,అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుందన్నారు.తెలివి ఎవరికి సొంతం కాదని,జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని సూచించారు.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదని,అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,సమయానికి తినాలన్నారు.ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలన్నారు.అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నమని వారి ఆలోచన విధానం ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలోతహసిల్దార్ముద్దసానిరమేష్,ఎంపీడీవో మధుసూదన్,గ్రామపంచాయతీ కార్యదర్శి పత్తెం మంజుల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థులు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 రాష్ట్ర స్థాయి పోటీలకు చొప్పదండి మండల రుక్మాపూర్ గురుకుల సైనిక పాఠశాల విద్యార్థుల ఎంపిక అయ్యారు. సైనిక్ స్కూల్ విద్యార్థులగు బి.రిశ్వంత్ పదవ, డి.హర్షిత్ తొమ్మిదవ, కే.తేజేశ్వర్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సెయింట్ జార్జ్ స్కూల్ కొత్తపల్లిలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ పోటీలలో ఎంపికై డిసెంబర్ నెలలో 14వ తేది నుండి 16వ తేది వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి (లైబ్రేరియన్) వారి హౌస్ పేరెంట్స్ ను, క్లాస్‌టీచర్స్‌ను,అధ్యాపకులను మరియు ఉపాధ్యాయులను



పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ జి.శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, జెవీపి ప్రమోద్ రాజు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,నవంబర్.28,
భువనగిరి పట్టణంలో,బీబీనగర్ మండలం ముగ్దుంపల్లి గ్రామానికి చెందిన మట్ట అశోక్ గౌడ్ కుమారుడు మట్ట గోపికృష్ణా గౌడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించినభువనగిరిమాజీశాసనసభ్యులుపైళ్లశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీను గెలిపించేందుకు కృషి
## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే

ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 28 జనసముద్రం న్యూస్
త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి ,రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,డిసిసి అధ్యక్షులతో కలసి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...



ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ట్రైన్ ఐఏఎస్




ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 28 జనసముద్రం న్యూస్
ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ట్రైన్ ఐఏఎస్ అధికారులు సందర్శించారు కళాశాలలోని తరగతిగదులనుపరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు కళాశాలకు సంబంధించిన వివరాలు విద్య విధానం తదితర విషయాలను ప్రిన్సిపల్ అబ్దుల్ అమీర్ ను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు ఇందులో కళాశాల అధ్యాపకులు స్థానిక అధికారులు పాల్గొన్నారు

## హుజురాబాద్ పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద పూలే కు ఘన నివాళులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28)
మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే కమిటీ మాజీ చైర్మన్ సందేల వెంకన్న ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సమావేశానికి తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ హాజరై మాట్లాడుతూ
మొట్ట మొదటిసారిగా బాలికల అభ్యున్నతి కొరకు పాఠశాలను ప్రారంభించిన ఘనత జ్యోతి రావుపూలే కు దక్కుతుందని తాను స్థాపించిన సత్యశోధన సంస్థ ద్వారా కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో పోరాటాలు చేసి తాను రచించిన గులాం గిరి ద్వారా బ్రాహ్మణ అగ్రవర్ణాల యొక్క పెత్తనాన్ని ఎదిరించడమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసింది మనువాదం కాదు, నీతి నిజాయితీతో ముందుకు నడిపించే మానవతావాదము కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆనాడే నొక్కి



చెప్పినటువంటి మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపినారు .
కార్యక్రమంలో మేకల మొగిలయ్య, బత్తుల మనోజ్ రామ్ ,సారయ్య , బి వెంకట్ ,పసుల స్వామి రామ్, రాజేశ్వర్, న్యాయవాది తిరుపతి, చిలుకామారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## కంగ్టి లో గిరిజన గురుకుల పాఠశాలలో రికార్డులు పరిశీలించిన తహశీల్దార్ అబ్దుల్ నయీమ్ ఖాన్



కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో లో ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను గురువారం రోజు సందర్శించి పాఠశాల కు సంబందించిన రికార్డులను పరిశీలించారు తగిన సూచనలు సలహాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను రుచికరమైన భోజనం అందించాలని సూచించారు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. తహశీల్దార్ తో పాటు కార్యాలయ సిబ్బంది తాజోద్దిన్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాలల మహాపాదయాత్రకు స్వాగతం పలికిన ఘట్కేసర్ మున్సిపల్ మాలల అధ్యక్షుడు ఏజ్జల రఘు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.28)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ:-మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన మహా పాదయాత్రలో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 38 రోజులు వెయ్యికిలోమీటర్లు16 జిల్లాలు 35 నియోజకవర్గాలు పిల్లి సుధాకర్ మాలల మహాపాదయాత్ర గురువారం రోజు ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని కి చేరుకున్న సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ మాల మహానాడు అధ్యక్షుడు ఎజ్జల రఘు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టినపిల్లిసుధాకర్‌కుమహిళలుమంగళహారతులతో స్వాగతంపలికినుదుట తిలకందిద్ది ఆహ్వానిస్తున్నారు. ఈ పాదయాత్ర ఘట్కేసర్ చేరుకునేసరికి నేటికీ 1000 కిలోమీటర్లు నడిచారు. ఘట్కేసర్ లోని



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య వర్గీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిచ్చులు పెడుతున్నాయని ఈ ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరు రమేష్,రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,రాష్ట్రీయ వర్కింగ్ కమిటీ



అధ్యక్షుడు చిప్పల నర్సింగరావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికాంత్,జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం,జిల్లా ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు,ఘట్కేసర్ మండలంమున్సిపల్ అధ్యక్షుడు ఎజ్జల రఘు,ఉమ్మడి మండల అధ్యక్షుడు గన్మల్ల మల్లేష్,ప్రధానకార్యదర్శి గుమ్మడిమురళీమోహన్,స్థానిక నాయకులు మేకల దాసు,మేకల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులు..!!
## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, నవంబర్ 28: మహాత్మా జ్యోతి రావు పులే వర్ధంతి సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పూలే అంటరానితనం, కుల వివక్షలకు వ్యతిరేకంగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తని అన్నారు. మహిళల విద్య, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని,బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని అన్నారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని



కూడా స్థాపించాడని,గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి, పూలే ముఖ్య రచనలు మొదలైనవి రచించారని అన్నారు. మహాత్మ పూలే తన గురువు అని అంబేద్కర్ ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉబ్బపల్లి భాస్కర్,దైద కిరణ్ కుమార్, అవి రెండ్ల సందీప్ కుమార్, పోలేపాక సురేందర్,ఉబ్బపల్లి శంకర్, దైద గోపి, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి రాజ్ కుమార్ మహంకాళి సురేష్, దైద శరత్ కుమార్,అవి రెండ్ల విజయ్, కంది కంటి విష్ణు,దైద పవన్, పొదిల రమేష్,దైద కిషోర్, అజ్జు, కొత్తపెల్లి మణి, కెవిపిఎస్ నాయకులు రెమడాల పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు







మహబూబాబాద్, ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.28
మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్‌అధికారినరసింహస్వామి,మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్.జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వం కు బుద్ధిచెప్తం

- **12వేల జీవనభృతి సాధనకోసం పోరాడుదాం**
- **వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలపుకోవాలి**
- **అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుడప సురేష్**



ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 28 జనసముద్రం న్యూస్
వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వంకుబుద్ధిచెప్తం అని, వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలపుకొని 12వేల జీవనభృతి అమలు చేయాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలకు పూనుకుంటాం అని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడుప సురేష్‌లి హేచ్చరించారు.
అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు 12వేల జీవనభృతి అమలు కోసం మావల మండల పరిధిలో వ్యవసాయ కూలీలతో కరపత్రాలు విడుదల చేసిన అనంతరం. ఈ సందర్భంగా -అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొడప సురేష్‌లి మాట్లాడుతు: దేశంలో 50% పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 55% పైగా వ్యవసాయ కార్మికులు ఉన్నారని వీరికి ఏడాది పొడవున వ్యవసాయంలో పని దొరకటం లేదని, పని దొరికిన దినాలలో తక్కువ ఆదాయం వస్తుందని దీనివలన విద్య, వైద్యం, తలదాచుకోవడానికి గూడు లేక జంతువుల మాదిరిగా బతుకుతున్నారని అన్నారు పుట్టిన పిల్లలకు పౌష్టిక ఆహారం లేక తగినంత బరువు లేక శరీరంలో కావాల్సిన రక్తం లేక వారి పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లంకె బిందెలు ఉంచాడేమోనని అనుకున్న కానీ ఖజానంత ఖాళీ చేసి పోయాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సరైనది కాదని. ధనిక రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం అన్న కేసీఆర్ తన పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమేనని దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది ఏమీ లేదని. ఒకరిపై ఒకరు చమత్కారాలు సెల్ ఒక్కులతో కూలీలను మోసం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలకి 4000 రూపాయలు ఇస్తానని హామీ ప్రకారం అంటే సంవత్సరానికి 45 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్ అఖిలభారత ప్రగతిశీలవ్యవసాయకార్మికసంఘంజిల్లా నాయకులు బుచ్చిరా వ్యవసాయ కూలీలు జంగు భాయి . తార బాయి. షబానా. సోను. సావిత్రిబాయి. ఫక్రు బాయి . తదితరులుపాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘన స్వాగతం పలికిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

## పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన చమర్తి జగన్ మోహన్ రాజు

లిరాజంపేటపట్టణం/పార్లమెంట్ జనసముద్రంన్యూస్- నవంబర్ 28

సంక్రాంతి నాటికల్లా గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ముందరంగా రహదారుల మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గౌరవ బీ.సీ జనార్దన్ రెడ్డి అన్నారు.

నేడు అన్నమయ్య జిల్లా, రాజంపేట కి మొట్ట మొదటిసారి విచ్చేసిన మంత్రిగారు రోడ్ల మరమ్మత్తుల పనులపై రాజంపేట ఆర్ అండ్ బి అతిథి గృహం నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.





నేడు రాజంపేటకు విచ్చేసిన గౌరవ మంత్రి గారికి పెద్ద ఎత్తున చమర్తి అనుచరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి గారి దృష్టికి రాజంపేట అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను చర్చిస్తూ,పలు సమస్యలపై ఆయన విన్నవించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తనకు జరిగిన అన్యాయంకు పట్టుదలగా చదివి న్యాయ శాస్త్రం పట్ట అందుకున్న నిరుపేద విద్యార్థి

జనసముద్రం న్యూస్, నవంబర్ 28, సంగారెడ్డిజిల్లా జహీరాబాద్ డివిజన్ జరా సంగం మండల పరిధిలోని కప్పాడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన గొల్ల సంగమేశ్వర్, కూలీ పనులు చేసే తల్లిదండ్రుల శ్రమ గుర్తించి,ఏదన్నా సాధించాలి, అని పట్టుదలగా చదువుతుండగా ఆ గ్రామ పెద్ద ఆ గ్రామ సర్పంచ్ తన ఇంటి ప్లాట్ పై కన్నేసి తనకు ఉన్న అమాయకులు అయిన తన తల్లిదండ్రులను చూసి తమ ప్లాటు ఆ నాయకుడు, తన న్యాయవాద వృత్తిని అడ్డు పెట్టుకొని కబ్జ చేశాడు.ఇది చూసి కూడా ఎదిరించే శక్తి లేక కేసులకు భయపడి,చదువుకునే తను ఇందులో దూరితే జీవితం నాశనం అవుతుంది అని భావించి, పోస్టు గ్రాడ్యుయేషన్ బిఎడ్ పూర్తి చేశాడు, కానీ ఇలాంటి చీడ పురుగులు గ్రామాల్లో అనవసర అలజడులు సృష్టించి ,నిరుపేదలకు అమాయకులకు 10 సం రాలు పరిపాలించి వాల ఓట్లు



వేయించుకొని స్వంత గ్రామంలో అదరించకున్న కూడా ఆదరించిన గ్రామంలో పశువులు మూగా జీవులు కామంతో తల్లి ,చెల్లి అనే వాయువరుస చేతియకుండ వెంటపడ్డట్టు తనను నమ్మి 10 సం రాలు ఓట్లు వేస్తే ఆదరించిన ఓటర్లనే నిండా నుంచి తను గతంలో ఎవరిపై పోటీ చేశాడో వారికే అమ్ముడు పోయి అన్నం పెట్టిన అమ్మకే కామం కోర్కెలు కోరినట్టు మానవత్వం మరిచి పైసల కోసం కబ్జాలకు పాల్పడుతూ ఒక ముఠా గా మారి ఓట్లు వేస్తే ఊరి గుట్టు తెలుసుకొని ,రాజకీయ న్యాయవాదిఅనే చట్టం ముసుగులో అమాయకులను చూసి గ్రామంలో పిచ్చి కుక్కల వలె రెచ్చి పోయి, కబ్జాలకు పాల్పడటం చూసి అలాంటి వారికి,

తప్పకుండా ఎదిరించాలంటే న్యాయవాద వృత్తిని చదువుకోవాలి అని, వెంటనే న్యాయ విద్య చదివి పట్ట భద్రుడు అయ్యారు. ఇలా చదివిన చదువు తన ఒక్కరితో ఆగిపోవద్దు అని ఆ గ్రామంలో ఇంకో ఐదు గురికి కూడా లా కాలేజి లో ప్రవేశింప చేసి చిన్న గ్రామం ఆయన కప్పాడ్ గ్రామంలో ఒక్క సరే ఆరు గురికీ లా కాలేజి లో ప్రవేశింప జేసిన గొల్ల సంగమేశ్వర్ ను గ్రామ ప్రజలు తోటి యువకులు అభినందించి స్వీట్లు పంచుకున్నారు.




# తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్,28

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ మరియు నారా రామ్మూర్తి నాయుడు కుటుంబసభ్యులకు రాజంపేట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా చంద్రగిరి ప్రజలకు ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని గుర్తు చేసుకున్నారు .



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, హ్యూమన్ రిసోర్సెస్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కలిసి రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి,జనసముద్రం న్యూస్ నవంబర్,28

గురువారంరోజు చంద్రగిరి నారావారిపల్లెలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా బాబు గారుప్రదేశ్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, హ్యూమన్ రిసోర్సెస్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కలిసినరాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య ప్రాజెక్టు , పింఛా ప్రాజెక్ట్ పున నిర్మాణం కోసం కార్యచరణ చేపట్టడం

రాయచోటి- జనసముద్రం న్యూస్ నవంబర్,28

నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారిని కలిసిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం

ఈరోజు నారావారిపల్లెలో జరిగిన స్వర్గీయ నారా రామ్మూర్తి గారి దిశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం గారు, అదే కార్యక్రమంలో పాల్గొన్న నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారిని కలిసి అన్నమయ్య ప్రాజెక్టు, పించ ప్రాజెక్ట్, గురించి వారితో చర్చించారు. భారీ వరదల్లో అప్పటి జగన్ సర్కార్ ఘోర నిర్లక్ష్యం కారణంగా కొట్టుకుపోయిన ప్రాజెక్టులను తిరిగి నిర్మిస్తామని గత ఎన్నికల్లో మన ప్రభుత్వం హామీ ఇచ్చిందని దానిని నెరవేర్చి దిశగా చర్యలు చేపట్టాలని



ఆయనను కోరారు.

దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు,స్థానికులు అందరితో చర్చించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికీ దుర్భరంగా జీవిస్తున్న బాధితులకు పునరవాసం కల్పించాలని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం గారు మంత్రిగారితో చర్చించారు .

# నర్సంభూది గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి జయప్ప



అగలి ప్రతినిధి జనసముద్రం న్యూస్, నవంబర్ 28, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి

అగలి మండల్ నరసంబుధి పంచాయతీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న మండల్ ప్రధాన కార్యదర్శి జయప్ప యూనిట్ ఇంచార్జ్ మంజునాథ్ భూతు ఇంచార్జ్ ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు, వంద రూపాయలు కడితే సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల బీమా వర్తిస్తుందని జయప్ప ఈ సందర్భంగా తెలిపారు

# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జనసముద్రం న్యూస్, నవంబర్ 28, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లో శుభం కన్వర్షన్ లో జరిగిన వివాహ మహోత్సవం లో పాల్గొన్న జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు, కప్పాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బి. రవికుమార్ కుమార్తె సరస్వతి, -సాయి కిరణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలోఎంఎల్ఏ వెంబడి మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశం,మండల పార్టీ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు బి సంగమేశ్వర్, కేతకీ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింహగౌడ్,అడ్వకేట్ అంజయ్య,శ్రీనివాస్ రెడ్డి రాచన్న పాటిల్, తది తరులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram